సుఫల అక్షరం
www.aksharamtelugudaily.com
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
శనివారం, 11 నవంబర్ 2023 పేజీలు : 10



ఎన్నికలు తర్వాత 3న కౌంటింగ్ ప్రక్రియకు

# సిద్ధంగా ఉండాలి

పోలీసు శాఖ పరిశీలకులు ఆర్.ఇలంగో

**మంచిర్యాలబ్యూరో, (అక్షరం న్యూస్) :** శాసనసభ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలో ఎన్నికల నిర్వహణ,కౌంటింగ్ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని పోలీసు శాఖ పరిశీలకులు ఆర్.ఇలంగో అన్నారు.ఆ క్రమంలో చూస్తే..ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్,రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ రమా.రాజేశ్వరి,జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)సబావత్ మోతిలాల్,డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్,ఎ.సి.పి. తిరుపతిరెడ్డి,పంచాయతీరాజ్ ఈ.ఈ.ఎం. స్వామిరాజ్తో కలిసి పరిశీలించారు.ఆ సందర్భంగా పోలీసు శాఖ పరిశీలకులు మాట్లాడుతూ..ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని,ఈ నెల 30న పోలింగ్,డిసెంబర్ 3న కౌంటింగ్ జరుగుతాయని,ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటుందని తెలిపారు.ఆ పోలింగ్,కౌంటింగ్ మిగతా2 లో..

# పార్టీలకు పాతర..! జంపింగ్‌ల జాతర..!!

- జంపింగ్ లీడర్ల తీరుపై జనం ఉమ్మేస్తున్న వైనం
- స్వలాభం కోసం పార్టీలు మారుతూ విలువలు కోల్పోతున్న నాయకులు
- పూటకో పార్టీ మారుతూ తెగ హల్చల్ చేస్తున్న కొందరు లీడర్లు
- జంపింగ్ లీడర్లతో ఓటు బ్యాంకు పెరుగుతుందని భావిస్తున్న ఆయా పార్టీలు
- పార్టీలు మారే లీడర్లు చెబితే మేమెట్ల ఒట్టేస్తం అని పూల్ క్లారిటీతో ఉన్న జనం

2లో..






మనం వేసే ఓటు ఒక్కటే

# మన ఆయుధం..!

అక్షరం తెలుగు దినపత్రిక స్పెషల్ ఫోకస్

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, (అక్షరం న్యూస్):** ఈ రాజకీయాలు నాకెందుకు?అని అనుకుంటున్నారా? మీకు రాజకీయాలు అవసరం లేకపోయినా, మీరు రాజకీయాల గురించి పట్టించుకోకపోయినా మీ జీవితాన్ని మీ పిల్లల భవిష్యత్తును మార్చగలిగేది ఒక్క రాజకీయాలు మాత్రమే ప్రజాస్వామ్యంలో అధికారానికి వచ్చే ప్రభుత్వము మనమేసే ఓట్లు తోనే. బాధ్యత గల పౌరుడిగా మన జీవితాన్ని మనం మలుచుకోవటానికి మన ఓటుతోనే వీలవుతుంది. మరి ఓటు ఎవరికి వేస్తే మనకు మన భవిష్యత్తుకు మంచిది అని తెలియాలంటే ఏ పార్టీ ఏలాంటి సిద్ధాంతాలతో నడుస్తుంది? ఏ పార్టీ నిజాయితీగా ఉంటుంది? ఏ పార్టీ, మన దేశాన్ని, మన ధర్మాన్ని రక్షించడానికి కట్టుబడి ఉంది? ఏ పార్టీ లంచగొండితనంగా తన కుటుంబానికి మాత్రమే మంచి జరగెట్టుగా ఉన్నాయి అని మనం తెలుసుకుంటేనే మనం సరైన పార్టీకి ఓటు వేయగలుగుతాం. మన ఓటుతోనే ప్రభుత్వాలు ఏర్పడతాయి! మనం ఓటు వేసేది ఎవరికో అధికారం మిగతా2 లో..



ఖమ్మం జిల్లాలో

# దారుణం..

- కన్న కూతురిని హత్య చేసిన కసాయి తండ్రి..
- కూతురు ఉషా మృతి, అల్లుడు కృష్ణ పరిస్థితి విషమయం..
- అంబులెన్స్ లో ఆసుపత్రి కి తరలించిన స్థానికులు..
- ఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ రహిమాన్, సిఐ సాగర్, ఎస్సై మేడా ప్రసాద్
- కేసు నమోదు చేసిన పోలీసులు...

2లో..





# బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతీ గడపకు తీసుకెళ్లాలి



- నామినేషన్ మహోత్సవానికి వేలాదిగా తరలివచ్చి ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతాభివందనాలు
- రామగుండం శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ అక్షరం న్యూస్:** దీపావళి పండుగ తర్వాత బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతి నిధులు, నాయకులు,కార్యకర్తలు,రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన లో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను తిరిగి అధికారంలోకి రాగానే అమలు చేయనున్న మేనిఫెస్టో మిగతా2 లో..

# ఎంపీ వద్దిరాజుతో కలిసి కేటీఆర్‌తో భేటీ అయిన మాజీ మంత్రి సంభాని..



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 10( అక్షరంన్యూస్):** మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన తర్వాత రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే.టీ.రామారావుతో భేటీ అయ్యారు. అదేవిధంగా, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు ఊకే అబ్బయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడవల్లి కృష్ణ, పీసీసీ ప్రధాన కార్యదర్శి మానవతారాయ్, ఇల్లందు నియోజకవర్గ ప్రముఖులు, మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ మడత వెంకట్ గౌడ్,వైరా నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు రామచంద్ర నాయక్ తదితరులు తమ ముఖ్య అనుచరులతో పాటు ఎంపీ రవిచంద్ర నేతృత్వంలో శుక్రవారం మధ్యాహ్నం కేటీఆర్ ను కలిశారు. తెలంగాణ సర్వతోముఖాభి, వృద్ధికి, బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు సంపూర్ణ మద్దతునివ్వాల్సిందిగా కేటీఆర్ కోరగా, అందుకు వారు సానుకూలంగా స్పందించారు.

# ఖమ్మం జిల్లాలో దారుణం..




**ఖమ్మం/ వైరా (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండలం తాటిపూడి గ్రామంలో భూమి వివాదం ఆస్తులు విషయంలో తండ్రి పిట్టల రాములనే వ్యక్తి కూతురిని అల్లుడిని గొడ్డలి కత్తితో నరికి హత్యాయత్నానికి పాల్పడ్డాడు.. ఈ సంఘటనలో కూతురు పరిసబోయిన ఉషా మృతి అక్కడికక్కడే మృతి చెందింది అల్లుడు కృష్ణ పరిస్థితి విషమించటంతో అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని వైరా ఏసిపి రహమాన్ సీఐ సాగర్ ఎస్సై మేడ ప్రసాద్ పరిశీలించి కేసు నమోదు చేశారు. తాటిపూడి గ్రామానికి చెందిన తండ్రి పిట్టల రాములుకి కుమార్తె ఉషశ్రీ కి ఆస్తులు విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా వివాదం ఏర్పడింది ఉషశ్రీ తాత మన్యం వెంకయ్య కు సంబంధించిన ఆస్తిని మనవరా లు ఉష పేరుతో రిజిస్టర్ చేయటంతో ఈ వివాదం ఏర్పడింది వివాదంపై గత కొన్ని సంవత్సరాలుగా కోర్టు చుట్టూ ఇరువర్గాలు తిరిగిన పరిష్కారం కాలేదు శుక్రవారం ఉదయం ఉషశ్రీ ఇంటి వద్ద తండ్రి పిట్టల రాములు మధ్య వాగ్వి వాదం జరిగింది. వివాదం తీవ్రం కావడంతో తండ్రి పిట్టల రాములు తో పాటు కుమారులు ఇద్దరు గొడ్డలి కత్తి తీసుకొని కూతురు ఉష అల్లుడు కృష్ణ పై దాడి చేశారు. ఈ సంఘటనలో ఉషశ్రీ అక్కడికక్కడే మృతి చెందింది. కృష్ణకు తీవ్ర గాయాలయి పరిస్థితి విషమించటంతో స్థానికులు అంబులెన్స్ లో వెంటనే ఆసుపత్రికి తరలించారు.

# కెసిఆర్‌ను గద్దె దించవలసిన సమయం ఆసన్నమైంది....

- పొంగులేటి....



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 10 అక్షరం న్యూస్ :** లక్ష కోట్లు దోచుకున్న కెసిఆర్ ను గద్దె దించవలసిన సమయం ఆసన్నమైందని, ఓటు అనే ఆయుధంతో కెసిఆర్ కి బుద్ధి చెప్పాలని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రూరల్ మండలంలో పోలేపల్లి, గోళ్లపాడు తీర్థాల మంగళ గూడెం గ్రామాలలో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రోడ్ షో, కార్నర్ మీటింగులు జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, హైజాగ్ చేసి ఆనాడు తెలంగాణను ప్రజలను మోసం చేసి రెండుసార్లు ముఖ్యమంత్రి అయిన మాయల పకీరు కెసిఆర్ ఓడించాలన్నారు. 2014 ముందు కెసిఆర్ ఆర్థిక పరిస్థితి ఏంటో ఇప్పుడు ఏంటి అని ప్రజల ఆలోచించుకోవాలన్నారు. కూలిపోయే డ్యాములు కట్టి లక్ష కోట్ల రూపాయలను సీఎం కేసీఆర్ కొల్లగొట్టినట్లు తెలిపారు. అక్రమంగా సంపాదించిన లక్ష కోట్లు డబ్బులు పెట్టి మూడోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్న కెసిఆర్ కు బుద్ధి చెప్పవలసిన సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు అభద్రతకు గురికా వద్దన్నారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత ప్రతి ఆడబిడ్డకు 2500 జమ చేయడంతో పాటు, రాష్ట్రంలో ఎక్కడైనా మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తామన్నారు. మీ శీనన్న గెలవాలంటే హస్తం గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసానిలక్ష్మీనారాయణ, స్వర్ణకుమారి, రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి బత్తుల కుర్మారావు బోడావెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడ నామినేషన్..



**ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 10 అక్షరం న్యూస్ :** ఖమ్మం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శుక్రవారం పువ్వాడ అజయ్ నామినేషన్ దాఖలు చేశారు. సందర్భంగా అజయ్ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గం చరిత్రలో ఏనాడైనా మంత్రి పదవి వచ్చిందా ఇంత అభివృద్ధి జరిగిందా ప్రజల ఆలోచించాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినాక సబ్బండ వర్గాల ప్రయోజనాల కోసం అనేక వసతులు సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. గడిచిన 10 ఏళ్లలో ఖమ్మం స్వరూపమే మారిపోయింది అని అన్నారు. జరిగిన అభివృద్ధి ఇతర నగరాలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, కొండబాల కోటేశ్వరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆర్ జె సి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు పాతర..! జంపింగ్‌ల జాతర..!!

**భద్రాద్రి కొత్తగూడెం చర్ల /అక్షరం న్యూస్ /నవంబర్ 10:** నమ్మిన సిద్ధాంతాలు రాజకీయ విలువలు ఆత్మాభిమానంతో కూడుకున్న వ్యక్తిత్వాన్ని రాజకీయ నాయకులు వదిలేస్తున్నారని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. స్వలాభం అధికారం డబ్బే ప్రధమావధిగా పార్టీలు మారుతూ తమ వ్యక్తిగత విలువలను దిగజార్చుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు.దకప్పల తక్కెటను మరిపిస్తూ రోజుకో పార్టీలోకి జంప్ అవుతున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో కొనసాగిన పార్టీ ఫిరాయింపులు ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో సైతం కొనసాగుతున్నాయి. సేవా దృక్పథంతో రాజకీయాల్లో ఉన్నామంటూన్న నాయకులు ఇప్పుడు ఎన్నికల నేపథ్యంలో వ్యక్తిగత లబ్ధి కే పెద్ద పీట వేస్తూ పార్టీలను ఫిరాయిస్తున్నారని ప్రజలు అసహనాని వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికలు తర్వాత 3న కౌంటింగ్ ప్రక్రియకు సిద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

రోజులలో ఎలాంటి ఘటనలు జరుగకుండా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బందబోస్తు ఏర్పాటు చేయాలని,విధులు నిర్వహిస్తున్న అధికారుల కు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సౌకర్యాల నిర్వహణ ఉండాలని అధికారులను ఆదేశించారు.ఆ ఎన్నికల విధులు కేటాయించబ డిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,ఎన్నికల ప్రవర్తన నియమావళి కి లోబడి పని చేయాలని తెలిపారు.ఆ కార్యక్రమంలో హాజీపూర్ తహశిల్దార్,ఎన్నికల విభాగం అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతీ గడపకు తీసుకెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి)

గురించి తమ డివిజన్‌లలో, గ్రామ గ్రామాలలో, ఇంటింటికి, గడప గడపకు వివరించాలని రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కార్యకర్తలకు సూచించారు. స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తన నామినేషన్ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన నామినేషన్ మహొత్సవ ఆశీర్వాద సభకు వేలాదిగా హాజరై,తనను ఆశీర్వదించి,మద్దతు తెలిపిన ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమాను లు,ప్రజలకు ఆయన కృతజ్ఞతాభివందనలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకైన పాత్ర పోషించిన తనపై 125 కేసులు నమోదు కాగా, అందులో 45 నాన్ బెయిలబుల్ కేసులేనన్నారు.45 రోజులపాటు జైలు జీవితం గడిపానని,తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక తనపై ఉన్న కేసులన్నీ కొట్టివేశారన్నారు.తెలంగాణ రాష్ట్రమే గనుక సిద్ధించకపోతే తన జీవితమంతా కోర్టుల చుట్టూ,జైళ్ళ చుట్టూ తిరగడం తోనే గడిచిపోయేదన్నారు.ప్రజల పోరాట చైతన్యంతో, ఉద్యమస్ఫూర్తితో,కార్యాచరణతోనే రాష్ట్రం ఏర్పడగా తనపై ఉన్న కేసులన్నీ కొట్టివేశారన్నారు. 2021 లో నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సమయంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నవారు కోవిడ్ నిబంధనల ప్రకారం మాస్కులు ధరించలేదని ఇన్చార్జిగా ఉన్న తనపై హాలియా పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు,నాంపల్లి కోర్టులో పెండింగ్ లో ఉండడం మినహా మరే విధమైన నేరచరిత్ర తనకు లేదని, ఇతర కేసులు గాని తనపై లేవని,ఈ విషయం ఎన్నికల కమిషన్ కు తెలపడం జరిగిందని,తన బాధ్యతగా తనను నమ్మిన ప్రజలకు తెలపడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చానన్నారు.తనపై నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గొప్ప అవకాశం ఇచ్చారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు.కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో మరోమారు గెలిపించాలని,తాను గెలిస్తే నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానన్న కేటీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.ఈ విలేకరుల సమావేశంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్,డిప్యూటీ మేయర్ అభిషేక రావు, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేంగర్ల మల్లయ్య, మహిళా నాయకురాలు మూల విజయ రెడ్డి, కార్పొరేటర్ గాదం విజయనందు,బిఆర్ఎస్ నాయకులు చిప్ప రాజేశం మురళీధర్ రావు,తానిపర్తి గోపాలరావు,చెరుకు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మనం వేసే ఓటు ఒక్కటే మన ఆయుధం..!

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వటానికి కాదు. మన భవిష్యత్తును మన జీవితాలని సరి చేసుకోవటానికే. ఇలా జరగాలంటే ఏ పార్టీ ఏమిటో తెలుసుకోవాలి అంటే రాజకీయాలు మనకు తెలిసే ఉండాలి! అందుకే మనం రాజకీయం చేయకపోయినా రాజకీయాలు తెలుసుకోవటం చాలా ముఖ్యం. ఓటు ఒక్కటే మన ఆయుధం! దానితోనే మనం పోరాడాలి. మన ధర్మాన్ని మనం నిలబెట్టుకోవాలి.అందుకే రాజకీయాల గురించి పూర్తిగా తెలుసుకోండి. మన కులం వాడని, మన జిల్లా వాడని, మన ప్రాంతం వాడని నీకోసం, నాకోసం వీడి స్వార్థం కోసం, వాడి స్వార్థం కోసం ఓటు వేయకండి! నిజాయితీగా పనిచేసేవాడికి, మన హిందూ సనాతన ధర్మాన్ని కాపాడే నాయకున్ని, అవసరమైనప్పుడు సమాజానికి, ప్రజలకు రక్షణగా అండగా నిలబడే పార్టీకి, దేశం కోసం ధర్మం కోసం పాటుపడే పార్టీకే ఓటు వేయండి.

# ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం 23వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలి

- డిసెంబర్ 2 నుండి 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా విప్లవోత్సాహంతో జరుపుకోండి
- వర్గ పోరాటంలో, గెరిల్లా యుద్ధంలో భాగస్వామ్యం కండి
- తెలంగాణ రాష్ట్ర కమిటీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) పిలుపు

**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 10 అక్షరం న్యూస్:** శతృవు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడిని ఓడించండి. డిసెంబర్ 2 అనగానే ప్రజల రాజ్యాధికారం కోసం విప్లవ ప్రజలు చేత బూనిన ప్రజా ఆయుధం, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం ఆవిర్భావ దినం యాదికొస్తుంది, దోపిడి అణిచివేతల నుండి, శతృవు చేస్తున్న విధ్వంసం నుండి ప్రజల మాన, ప్రాణ, ఆస్తులను కాపాడడానికి, దోపిడి బానిసత్వం నుండి ప్రజలను విముక్తి చేయడానికి చేసిన సాహసోపేత ఘటనలు, విజయాలు గుర్తుకొస్తాయి. ఈ డిసెంబర్ 2 నాటికి మన కు 23 యేండ్లు నిండుతాయి. 23 యేటా డిసెంబర్ 2 నుండి 8 వరకు అటవి, మైదాన, పట్టణ ప్రాంతాలల్లో వార్షిక సంబరాలు విప్లవోత్సాహంతో ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర కమిటి పిలుపునిస్తుంది. గత సంవత్సర కాలంగా విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడిలో భాగంగా శతృవు మన పార్టీ, పై, ప్రజలపై చేసిన దాడుల నుండి కాపాడడానికి శతృవు బలగాలను సాహసోపేతంగా ప్రతిఘటిస్తూ అసువులు బాసిన వీర గెరిల్లాలకు, బూటకపు ఎన్ కౌంటర్లలో, ఎన్ కౌంటర్లలో, విద్రోహుల్లో, దుర్ఘటనల్లో, అనారోగ్యాలతో అసువులు బాసిన అమర వీరులందరికీ, ప్రజలకు తెలంగాణ రాష్ట్ర కమిటీ తలవంచి వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తున్నది.

ఐదు దశాబ్దాల సాయుధ పోరాట సామాజిక చరిత్రను తెలంగాణ ప్రజలు ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. గడి భూస్వామ్య పద ఘట్టనల క్రింద పడి నలిగిన దశలో జనం వారిపై కసితో దున్నే వారికి భూమి నినాదంతో భూమి కోసం, ప్రజా విముక్తి కోసం ప్రజల్లో ఉప్పొంగిన ఉద్రేకం పీడిత రైతాంగాన్ని సాయుధుల్ని చేసి రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపింది. ఈనాడు కాసింత భూమి లభించి తిండి, బట్ట, నీడ దొరుకుతుందంటే ఉరకలెత్తించిన భూస్వామ్య వ్యతిరేక పోరాటాల ఫలితమే. ఆనాడు వర్గ పోరాటంలో రైతాంగం, విద్యార్థులు, కార్మిక వర్గం చూపిన తెగువా నేటికి సాగుతున్న సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడి దారుల, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను నడుపుతూ తొలితరం నుండి నేటి విప్లవ కారుల వరకు కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యుడు కా. కటకం సుదర్శన్, కా. అనిత(%ణఎజవీ%), కా. రాజేష్ (%ూజవీ%), కా. - అశోక్ (%ూవీ%), మాచర్ల లక్ష్మీ(%ూవీ%), మాచర్ల పోచన్న (%ూవీ%).. దాడి రాజన్న (%ూవీ%) త్యాగాలు వర్గ పోరాటానికి సజీవ సంతకం. వారి ఆదర్శాలను పునికిపుచ్చుకొని త్యాగాల వారసత్వాన్ని కొనసాగించాలని తెలంగాణ విప్లవ ప్రజలకు మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నాం.

నేడు అణిచివేత దోపిడి రూపాలు పార్లమెంట్ ప్రజాస్వామ్యం పేరుతో చట్టం ముసుగులో కొనసాగుతున్నాయి. దోపిడి దొంగలంతా పార్లమెంట్ వ్యవస్థలో గుమిగూడి దోపిడిని చట్టబద్ధం చేసి దేశాన్ని అమ్మడానికి ప్రపంచ పటాన్ని ముందు పెట్టుకుంటున్నారు. దీన్నే దేశ అభివృద్ధి అంటున్నారు. ప్రజలను నమ్మించడానికి ప్రవేటీకరణను ఉద్యోగ, ఉపాధి కల్పన అంటున్నారు. వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్నామని అంటున్నారు. వాస్తవానికి తెలంగాణలో దోపిడి పాలక ప్రభుత్వం బీఆర్ఎస్ అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాల వలన వ్యవసాయ రంగం సంక్షోభంలో పడింది. రైతులు వ్యవసాయ భూములను కోల్పోతున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం అవుతున్నాయి. తద్వారా వున్న ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం లక్షల్లో పెరిగింది. మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరిగాయి. దళితులపై దాడులు, అణిచివేత, అవమానాలు పెరిగాయి. ఆదివాసీలు జల్, జంగల్,జమీన్ సర్వ అధికారాలు కోల్పోతున్నారు. మత మైనార్టీలపై బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజపు దాడులు కొనసాగుతున్నాయి. అన్ని సెక్షన్ల ప్రజల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు పెరిగాయి. ఆకలి, దారిద్ర్యం పెరిగింది. ఫలితంగా తెలంగాణలో వర్గ వైరుధ్యాలు పెరుగుతున్నాయి. అన్ని రంగాల, సెక్షన్ల ప్రజలు సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలు క్రమంగా విస్తృతంగా పెరుగుతున్నాయి. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించమని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పర్చాలని, పంట నష్టానికి భీమా కల్పించమని, ఎరువులు కల్పించమని పోరాడుతున్నారు. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించమని, పర్మినెంట్ చేయమని, జీతాలు పెంచమని సింగరేణి, ఆర్టీసీ కార్మికులే కాదు అన్ని రంగాల కార్మికులు, నిరుద్యోగులు, విద్యార్థులు, అంగన్ వాడి కార్యకర్తలు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కాంట్రాక్టు బేసిక్ ఉద్యోగులు సమరశీల పోరాటాలు చేస్తున్నారు. మహిళలు, దళితులు, ఆదివాసీలు సామాజిక వివక్షకు, దోపిడి అణిచివేతలకు, అవమానాలకు, హత్యలు, అత్యాచారాలకు, ఆదివాసులను అడవుల నుండి బేదఖల్ చేసే హరితహారంకు వ్యతిరేకంగా, పోడు భూముల రక్షణ కోసం, రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కులు అమలు కోసం పోరాడుతూనే జల్, జంగల్, జీమీన్, తమ అస్థిత్వ, అస్మిత, ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నారు. అన్ని వర్గాల పోరాటాల్లో మహిళలే ముందు వరుసన వుంటున్నారు. ఈ ప్రజా పునాదిపై ఆధారపడి పార్టీ, %ూా+ూా%, ఐక్య సంఘటనల సంఘటితీకరణ కృషి కొనసాగుతుంది. అయితే ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న మావోయిస్టు పార్టీ ఉద్యమమూ, దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చడానికి, సామ్రాజ్యవాద ప్రపంచీకరణ చేయడానికి ప్రధాన అడ్డంకిగా వుండడంతో విప్లవోద్యమ నిర్మూలనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్ఎస్ఎస్, బీజేపి, బీఆర్ఎస్ కూటమి సంయుక్తంగా ఈ దాడిని కొనసాగిస్తున్నాయి. 2022 అక్టోబర్ నుండి విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడి దేశ వ్యాప్తంగా కొనసాగుతోంది. ఇందులో కలంధారీ మావోయిస్టు, అర్బన్ నక్సలైట్ల పేర్లతో ప్రజాస్వామిక మేధావులపై, సామాజిక కార్యకర్తలపై పట్టణ, మైదాన ప్రాంతాల్లో తీవ్రమైన దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడిని సమస్త ప్రజలు ఐక్యమై ఓడించడానికి వర్గ పోరాటాన్ని తీవ్ర తరం చేయాల్సిన అవసరం వుంది. కనుక ప్రజల సంఘటితీకరణ కోసం కృషి చేయడం మన ముందున్న తక్షణ కర్తవ్యం.

దేశ వ్యాప్తంగా 2022 డిసెంబర్ నుండి 2023 డిసెంబర్ వరకు గడిచిన సంవత్సర కాలంలో మన పార్టీ నాయకత్వంలో %ూా+ూా%, దేశ వ్యాప్తంగా వివిధ గెరిల్లా జోన్లలో ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాల్లో దాదాపు 150 గెరిల్లా యుద్ధ చర్యలు నిర్వహించింది. ఈ చర్యల ద్వారా శత్రువు పోలీసు, పారా మిలిటరీ,కమాండో, వాయుసేన, భారతసేన బలగాలకు చెందిన సుమారు 70 మందిని నిర్మూలించి, 151 మందిని గాయ పర్చింది. వారి నుండి 3 ఆయుధాల్ని, వందలాది తూటాల్ని ఇతర యుద్ధ సామాగ్రిని స్వాధీనం చేసుకుంది. 21 మంది పోలీసు ఇన్ఫార్మర్లను, 10 మంది ప్రజా వ్యతిరేక బీజేపి, తదితర బూర్జువా రాజకీయ నాయకులను, ముగ్గురు ప్రజా శతృవులను, ఇద్దరు ప్రతిఘాతుక ద్రోహులను నిర్మూలించింది. అనేక చోట్ల




కార్పొరేటీకరణను - సైనికీకరణలను వ్యతిరేకిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులను, దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల ఆస్తులను ధ్వంసం చేసింది. 100కు పైగా ఎన్ కౌంటర్లల్లో, పోలీసు దాడుల్లో పోలీసు, పారా మిలిటరీ కమాండో, వాయుసేన, భారత సేన బలగాల దాడులను %ూా+ూా% తిప్పికొట్టింది. విప్లవ రాజకీయాలతో ఆదివాసీలు, గిరాదివాసీ ప్రజలు జల్, జంగల్, జమీన్ ను కాపాడుకునేందుకు, తమ అస్థిత్వాన్ని, అస్మితను, ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు వీరోచితంగా జీవన, మరణ పోరాటాలు చేస్తున్న ప్రజలకు రక్షణగా, అండగా నిలబడింది. ప్రజలు సైతం వర్గ పోరాటాల్లో పాల్గొంటూనే %ూా+ూా%కు అండగా నిలుస్తున్నారు. ప్రజా మిలిషియా కూడా గెరిల్లా యుద్ధంలో, క్రియాశీలంగా, సమరశీలంగా పాల్గొని ప్రజల విజయాల్లో పాలుపంచుకుంటుంది. దోపిడి పీడనల నుండి ప్రజలు తమను తాము విముక్తి చేసుకోవడానికి త్యాగాలకు వెరవకుండా వర్గ పోరాటాల్లో-గెరిల్లా చర్యల్లో పాల్గోవడమనేది అనన్యసామాన్యం. విప్లవ ప్రజలు సృష్టిస్తున్న కొత్త చరిత్ర నుండి కార్మికులు, రైతాంగం, విద్యార్థులు, ఉద్యోగులు మేధావులు, ప్రజాస్వామిక వాదులు, మహిళలు సమస్త సెక్షన్ల ప్రజలు యావత్తు రాష్ట్ర ప్రజలంతా స్ఫూర్తిని పొందుతూ సమరశీల పోరాటాల్లో ముందునిలవండి. పోరాడితే పోయేది ఏమి లేదు బానిస సంకెళ్ళు తప్ప. దోపిడి వర్గాలకు వారి ప్రయోజనాల భద్రత కోసం బూర్జువా సైన్యాలు వున్నాయి. కాని బలమైన శతృవును ఓడించడానికి మనకు కోట్లాది పీడిత ప్రజల సంఘటిత సైన్యం వుంది. యావత్తు పీడుతులంతా ఐక్య కావడమే మన బలమైన వ్యూహం. ప్రజలు పోరాటాలు, సాధించిన విజయాలు నిలుపుకోవడానికి ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం వుంది. దానికి అన్ని వైపుల మద్దతును, సహాయ సహకారాలను అందించి బలోపేతం చేసి, బలమైన ఆయుధంగా తయారు చేద్దాం. మనల్ని మనం రక్షించుకుందాం. దోపిడి నుండి విముక్తి పొందుదాం.

తెలంగాణలో మన పార్టీ తాత్కాలిక వెనకంజును అధికమించి విప్లవోద్యమాన్ని పురోగమింప చేయడమే మన ముందున్న ప్రధాన కర్తవ్యం. దానిని సాధించాలంటే వర్గ పోరాటాల్లో (సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా వర్గ, భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో ) పాల్గొంటూ తీవ్రతరం చేయాలి. పీడిత ప్రజలు పార్టీని, ప్రజా సైన్యాన్ని, విప్లవకర ఐక్య సంఘటనను కంటికి రెప్పలా కాపాడుకోవాలి. మావోయిస్టు పార్టీని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో పాలకులు కొనసాగిస్తున్న సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడిని ఓడించడానికి విప్లవ ప్రజలంతా గెరిల్లా యుద్ధంలో భాగస్వామ్యం కావాలి. గెరిల్లా యుద్ధాన్ని కొనసాగిస్తున్న %ూా+ూా%కు మద్దతుగా ప్రజల వంతు సహాయాన్ని అందించాలి. ఓటమి లేని బలమైన ప్రజా సైన్యాన్ని తయారు చేయడానికి ప్రతి ఇంట ఒక గెరిల్లాను తయారు చేసి %ూా+ూా%లోకి భర్తీ చేయాలి. ప్రజల ప్రత్యామ్నాయ రాజకీయాధికార విప్లవ ప్రజా ప్రభుత్వాలను నెలకొల్పే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలి.

దోపిడి పాలకులు మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా వర్ణిస్తున్నారు. కానీ మనం అప్పుల్లో వున్నట్లుగానే, మన దేశం, రాష్ట్రం కూడా అప్పుల్లో వుంది. దేశ సంపద అంబానీ, ఆదానీ, మోదీ, కేసీఆర్, కేటీఆర్ మెగా కృష్ణారెడ్డి, మురళి దివి కుటుంబం, %ూా%. పిచ్చిరెడ్డి, %ూాం%. కృష్ణారెడ్డి, %దీ%. పాథసారథి రెడ్డి కుటుంబం, రాంప్రసాద్ రెడ్డి. %జ%. ప్రతాప్ రెడ్డి కుటుంబం, మైహెూం రామేశ్వర్రావు లాంటి కొద్ది మంది దోపిడి దారుల చేతుల్లో పోగుపడి వుండగా, జీవితాంతం కష్టపడి దారిద్ర్యాన్ని అనుభవిస్తూ దిన దినం గండంగా అన్నట్లు కాలం వెళ్ళదీస్తున్న వాళ్ళు కోట్లల్లో వున్నారు. కుబేరులు అనుభవిస్తున్న సంపదంతా వాళ్ళు కష్టపడి సంపాదించింది కాదు. శ్రామికులు తమ జీవిత కాలమంతా కష్టపడి సృష్టించిన సంపద. మానవ శ్రమను, ప్రజా ధనాన్ని, ప్రకృతి వనరులను అక్రమంగా కొల్లగొట్టడం మూలంగా కుబేరులుగా మారారు. వీరి ప్రయోజనాల కోసం పాలకులు అమలు చేస్తున్న విధానాల వలన గత కొద్ది సంవత్సరాలుగా ప్రపంచ పెట్టుబడి-సామ్రాజ్యవాద వ్యవస్థ ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ, ఆహార, ఇంధన, వలస తదితర వ్యవస్థలు తీవ్రమైన సంక్షోభంలో కూరుకపోయి వున్నాయి. ఈ సంక్షోభాలకు కారణం పెట్టుబడిదారీ-సామ్రాజ్యవాద వ్యవస్థ అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ విధానాలే.

అందుకే ప్రజలారా! వ్యవసాయ రంగాన్ని, భూములను కాపాడుకోవడం కోసం సాయుధ రైతాంగ పోరాటాలకు సిద్ధం కావాలి. కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం పేరుతో చేస్తున్న కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా, శాస్త్రీయ విద్యా విధానం అమలు కోసం విద్యార్థులంతా మిలిటెంట్ పోరాటాలు చేపట్టాలి. దేశ పారిశ్రామిక, సేవా రంగాలన్నింటిని, అసంఘటిత రంగాన్ని కార్పొరేటీకరించడానికి వ్యతిరేకంగా సంఘటిత, అసంఘటిత కార్మికులు, చిన్న, మధ్య తరహా పెట్టుబడి దార్లు, చిన్న వ్యాపారులంతా సమైకంగా పోరాడాలి. అడవుల కార్పొరేటీకరణను చట్టబద్దం చేసిన అటవీ సంరక్షణ చట్టం-2023 రద్దుకై జల్, జంగల్, జమీన్ పై సర్వాధికారం కోసం, తమ అస్థిత్వం, అస్మిత, ఆత్మగౌరవం కోసం పోరాడాలి. పౌర సమాజంలో పౌర హక్కులు కాలరాయబడ్డాయి వాటి పరిరక్షణ కోసం మేధావులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజలు కదిలి ఉద్యమాలు చేపట్టాలి. దళితులు, మహిళలు, మత మైనార్టీలు ఆయా సెక్షన్ల ప్రజలు ఎదుర్కొంటున్న మౌళిక సమస్యల పరిష్కారానికి అన్ని వర్గాల ప్రజలు కలిసి కట్టుగా ఉద్యమాలు చేపట్టాలి. సమాజ మార్పు కోసం సాగుతున్న విప్లవంలో భాగస్వామ్యం కావాలి. పీడిత ప్రజల విముక్తి కోసం దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథాలో నిస్వార్థంగా పని చేస్తూ వీర మరణం పొందిన వీర గెరిల్లా యోధుల ఆదర్శాలతో, దృఢ సంకల్పంతో వర్గ పోరాటాన్ని- గెరిల్లా యుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేయడంలో పీడిత ప్రజలంతా భాగస్వామ్యం కావల్సిందిగా పిలుపునిస్తున్నాం.

# బీఎస్పీలో చేరిన పెద్దపల్లి ముస్లిం మైనారిటీ యువకులు, మహిళలు

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 10 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణం 12వ వార్డు సాగర్ రోడ్డులో నేడు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు 12వ వార్డ్ కి చెందిన ముస్లిం మైనారిటీ యువకులు ఎస్.కె ఖలీల్, ఎస్ డి.రుమాన్ గారి ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణానికి చెందిన బాబా, సమీర్, ముజాహిద్, హైమద్, సుల్తాన్, ఇమ్రాన్, మహిళలు దాదాపు 200 మందికి పైగా నేడు బహుజన్ సమాజ్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి దాసరి ఉష గారు పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం దాసరి ఉష గారు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణం ఎంతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ దాసరి మనోహర్ రెడ్డి గారు పెద్దపల్లి పట్టణం 12వ వార్డు లోని డ్రైనేజ్ ను చేస్తే మీ అభివృద్ధి ఏంటో మీకు అర్థమవుతుందని అన్నారు, పెద్దపల్లి పట్టణ మైనార్టీ సోదరులకు డబుల్ బెడ్రూం, మైనార్టీ లోన్ల విషయంలో అన్యాయాలు జరిగాయని ఆరోపించారు ఇక దుర్మార్గ పాలనకు చర్మ గీతం పాడాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు అలాగే అసెంబ్లీ ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి మన సమస్యలు తీర్చుకుందాం అని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పెద్దపల్లి మండల జడ్పిటిసి బండారి రామ్మూర్తి, 12వ వార్డు మాజీ కౌన్సిలర్ మర్రిపల్లి సతీష్, ఎస్కే ఖలీల్ సుల్తాన్ లతో పాటు పలువురు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపనకై రూ.15000 విరాళం

**- బీఎస్పీలో చేరిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 10 అక్షరం న్యూస్:** బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గారి సమక్షంలో పెద్దపల్లి స్వగృహం నందు నేడు మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా ఉద్గిర్ నుండి బహుజన్ సమాజ్ పార్టీ అన్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిపై అపూర్వమైన మక్కువతో బహుజన రాజ్య స్థాపనకై పెద్దపల్లిలో బీఎస్పీ జెండా ఎగరవేయాలని వారు మాణిక్రం సిండే, జలక్ రాజ్ జీవునే, మాధవ్ కబాడే గార్లు ప్రభుత్వ ఉపాధ్యాయు లగా మహారాష్ట్రలో బాధ్యతలు నెరవేరుస్తూ నేడు తమ వంతుగా 15000/- రూపాయల చెక్ ను విరాళంగా బీఎస్పి పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గారికి అందజేసి ఆశీర్వదించడం జరిగింది అనంతరం దాసరి ఉష గారు మాట్లాడుతూ తమపై వచ్చిన నమ్మకాన్ని ఒమ్ము చేయబోమని బహుజన రాజ్యాన్ని స్థాపించి తీరుతామన్నారు. అనంతరం నేడు సుల్తానాబాద్ మండలం పూసల గ్రామం నుండి మరియు ఓదెల మండలం కొలనురు గ్రామం నుండి జడల దివాకర్ గారి ఆధ్వర్యంలో మత్స్య పరిశ్రమ సొసైటీ పెద్ద మనుషులు రేగుల రాజయ్య, తుడి మల్లేశం, వీర నరసయ్య, మాదాపూర్ ఈశ్వరయ్య తదితరులు పార్టీలో చేరడం జరిగింది. అలాగే హనుమంతుని పేట గ్రామం నుండి ప్రస్తుత 9వ వార్డు మెంబర్ అయిన మద్ది సదయ్య గారు పార్టీలో చేరగా వారికి దాసరి ఉష గారు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. బీఎస్పి నాయకులు, కార్యకర్తలు, మహిళ కన్వీనర్లు పాల్గొన్నారు.

# పీజీహెచ్ఎం రమేష్‌కు ఘన సన్మానం



**కాల్వశ్రీరాంపూర్ పెద్దపెల్లి జిల్లా నవంబర్ 10 అక్షరం న్యూస్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారిగా విధులు నిర్వహించి కనగర్తి పాఠశాలకు బదిలీపై వెళ్లిన యర్రా రమేష్ ను కాల్వశ్రీరాంపూర్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శుక్రవారం ఎమ్మార్సీలో ఘనంగా సన్మానించారు. శాలువలు, పూలమాలలు, అభినందన జ్ఞాపికలు అందజేస్తూ పీజీహెచ్ఎం రమేష్ విద్యారంగంలో చేసిన విశేష సేవలను కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ రాజయ్య మాట్లాడుతూ ఉపాధ్యా య వృత్తి పవిత్రమైందని, సమాజానికి ఉత్తమ పౌరులను అందించేది ఉపాధ్యాయు లేనన్నారు. టీచర్ గా, పీజీ హెచ్ఎం గా తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. నిరాడంబరుడు, నిత్య కృషివలుడు, స్నేహశీలి అయిన రమేష్ తాను పనిచేసిన ప్రతి పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. అనంతరం సన్మాన గ్రహీత యర్రా రమేష్ మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని, ఉపాధ్యా యునీ, ఉపాధ్యాయులు పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. తనపై అభిమానంతో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో పీజీహెచ్ఎం రమేష్ చేసిన విద్యారంగ సేవలను కొనియాడారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు నరెడ్ల సునీత, సత్యనారాయణ, మల్లారెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, ఎమ్మార్సీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండూరి గాంధీ రావు

**- కామారెడ్డి సభ లో రేవంత్ రెడ్డి సమక్షంలో చేరిక**



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్ 10(అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండల పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండూరు గాంధీ రావు నేడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.కొండూరి గాంధీ రావు చేరికతో కాంగ్రెస్ పార్టీ మరింత ఊపు.ఆదుకుంది.శుక్రవారం రోజున రేవంత్ రెడ్డి కామారెడ్డి లో నామినేషన్ వేయగా రేవంత్ రెడ్డికి మద్దతుగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్,రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు సిరిసిల్ల ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి,వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్, కనమేని చక్రధర్ రెడ్డి,కొండూరి గాంధీరావులు కలిశారు.

## మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్ 10 (అక్షరం న్యూస్) :** గంజిరావుపేటమండల కేంద్రంలోని రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేయనున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం కు గురువారం భూమి పూజ చేశారు.పురోహితులు రాచర్ల పార్థసారథి ఆలయ నిర్మాణ కార్యక్ర మ భూమి పూజ నిర్వహించారు.దాతలు, భక్తులు,సంగ సభ్యుల సమష్టి సహకారం తో ఆలయ నిర్మాణ యుద్ధ ప్రతి పదికన పూర్తి చేసుకుందామని సంగ అధ్యక్షుడు ముత్యాల రాజిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు గడ్డం శ్రీకాంత్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి ఎంపీటీసీ కోటయ్య గారి రాజేందర్ రెడ్డి, సభ్యులు లక్కిరెడ్డి ప్రతాపరెడ్డి, మధుసూదన్ రెడ్డి,పోచిరెడ్డి,సత్యం రెడ్డి,రాజిరెడ్డి చల్ల కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## గోదావరిఖని 2 ఇన్ క్లైన్ వద్ద ఓటు అవగాహన సదస్సు కార్యక్రమం

**- ఓటు హక్కు పై అవగాహన సదస్సు,ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం.**




**గోదావరిఖని ప్రతినిధి/నవంబర్ -10/అక్షరం న్యూస్:** 23-రామగుండం నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్.ఓ) అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ( సిస్టమేటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్ )ఆధ్వర్యంలో శుక్రవారం ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రామగుండం రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్.ఓ.) అరుణ శ్రీ, స్వీప్ జిల్లా నోడల్ అధికారి రావుఫ్ ఖాన్,మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.నాగేశ్వర్ ,సింగరేణి ఆర్ జి 1 జిఎం.చింతల శ్రీనివాస్,రజిని పి.డి.అర్బన్ (డి.ఎం.సి.) మీడియా అండ్ కమ్యూనికేషన్ నోడల్ ఆఫీసర్, రామగుండం స్వీప్ నోడల్ ఆఫీసర్ స్వరూప రాణి పాల్గొన్నారు.

గోదావరిఖని లోని 2ఇన్ క్లైన్ వద్ద ఉదయం స్వీప్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని,ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించారు. రామగుండం రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్.ఒ.) అరుణ శ్రీ ఈ కార్యక్రమంలో పాల్గొని పోలింగ్ సమయంలో ఓటు హక్కు వినియోగం,పరిశీలన,ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. చైతన్య రథంతో కళాజాతర బృందం కళాకారులచె ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన,ఓటు ప్రాధాన్యత గురించి తమ గేయ రచన,ఆట,పాటలతో ప్రజలను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, 2 ఇన్ క్లైమ్ గని ఉద్యోగులు,కార్మికులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆరే తెలంగాణకు శ్రీరామరక్ష

**- రామగుండం ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 10/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రానికి సిఎం కెసిఆరే శ్రీరామరక్షని రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.శుక్రవారం 14 వ డివిజన్ కు చెందిన యువకులు వెల్పుల అనిల్ ఆధ్వర్యంలో అజయ్,రమేష్, నరేష్,రాజు,సురేష్,హరీష్,రాకేష్ బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.అధే విధంగా 50 వ డివిజన్, ఎల్లంపల్లి గ్రామానికి చెందిన 50 మంది బీ.ఆర్.ఎస్ పార్టీ చేరారు.వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ లో అమలవుతున్న సంక్షేమ పధకాలకు యువత బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరుతున్నరన్నారు.రామగుండం నియోజకవర్గం లో గులాబీ జెండా ఎగురవేసేలా యువత అంతా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో గడ్డం నారాయణ,శ్రీహరి,నారాయణదాసు మారుతి రాజు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సీఈఓరైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- సీఈవో నల్లపూరి వెంకన్న**



**మహబూబాబాద్ /కొత్తగూడ/ నవంబర్ 10 /అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని పోగుళ్లపల్లి లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సీఈఓ నల్లపూరి వెంకన్న, సీఈఓ వెంకన్న మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల లో విక్రయించి మద్దతు ధర పొందాలని, కొత్తగూడ, మండలం లోని పోగుళ్ళ పల్లి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, సీఈఓ నల్లపూరి వెంకన్న రైతులను కోరారు,శుక్రవారం రోజున పోగుళ్ళపల్లీ లో ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి గ్రేడ్ ధాన్యానికి, రూ.2,203,బీ గ్రేడ్(కామన్ రకం)ధాన్యానికి రూ.2183 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి, బండి లింగయ్య,ఏఈవో యశ్వంత్, అటెండర్ మొగిలి,శిరబోయిన వెంకన్న, హమాలి పెద్దమనిషి వల్లపు వెంకన్న, రైతులు కొమ్మనబోయిన సాంబయ్య, పసునుటి వెంకన్న, గ్రామ పెద్దలు,రైతులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 10(అక్షరం న్యూస్ ):** శుక్రవారం పెద్దపెల్లి క్యాంప్ కార్యాలయంలో దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో ఓదెల గ్రామానికి చెందిన శివాలయం యూత్ యువకులు మార్క చందు గట్టు అరవింద్ భూసారపు రాకేష్ నాగపురి సిద్దు నాగపురి రాకేష్ కాసారపు రాజు మార్క సాగర్ పోతుగంటి అజయ్ సూత్రాల నవీన్ తోట అనిదీప్ గుండేటి అజయ్ జీల ప్రవీణ్ కుమార్ మాచర్ల సాయి మాచర్ల బన్నీ పూదరి సిద్దు అనీష్ సాయి బుడిగ సాయితోపాటు యువకులు మాజీ ఎమ్మెల్యే దాసరి మనవరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దాసరి ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల శ్రీనివాస్ మార్క రవి కుమార్ కనిగిరి సతీష్ తీర్థాల కుమారస్వామి చింతం మొగిలి బుద్ధికుమార్ బుద్ధ రామస్వామి బుద్దే పోశెట్టి బోడ కుంటి మహేందర్ పడాల మల్లయ్య గోపతి ఎల్లయ్య రామినేని లక్ష్మణ్ తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠశాలలో అల్పాహారం ప్రారంభించిన ప్రధానోపాధ్యాయుడు



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 10 అక్షరం న్యూస్:** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పాఠశాల పిల్లలకు అల్పాహారం ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో కాల్వ శ్రీరాంపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరెడ్ల సునీత పాఠశాల పిల్లలకు " అల్పాహారం" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు ఉదయం తినకుండానే పాఠశాలకు వస్తున్నందున వారి ఆకలి తీర్చేందుకు అల్పాహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన విషయం విధితమే. అందులో భాగంగానే శుక్రవారం ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ఉప్మా వండి పెట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సునీత మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచడమే కాకుండా వారి అర్ధాకల్ని తీర్చి, పౌష్టికాహారాన్ని అందించడం కోసం పిల్లలకు అల్పాహారం అందిస్తున్నామన్నారు. ఉన్న ఊరు కన్నతల్లి లాంటి ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లల్ని చేర్పించి, ఉచిత నాణ్యమైన విద్యతో పాటుగా పౌష్టికాహారాన్ని పొందాలని ఆమె కోరారు. పల్లె ప్రగతికి ప్రభుత్వ పాఠశాలలే పట్టుకొమ్మలని, ప్రభుత్వ పాఠశాలల్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్లసమ్మయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలు సకల సౌకర్యాలతో అద్భుతంగా తయారయ్యాయని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినులు ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమత, పిల్లల తల్లిదండ్రులు మధ్యాహ్న భోజన పనివారు విజయ, సుశీల, విద్యార్థినీ, విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.

# మిల్లర్లతో కుమ్మక్కై రైతులను ముంచిన దాసరి మనోహర్ రెడ్డి

**- నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు**

**- వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు అభిమానులు**

**- కాంగ్రెస్ మయమైన ప్రధాన రహదారులు**




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 10 అక్షరం న్యూస్:** పెద్దపల్లి నియోజకవర్గంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని పార్టీ ఎమ్మెల్యేలను రైతులు ప్రజలు నమ్మేలా లేరని పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం కొరకు శుక్రవారం రోజున పార్టీ శ్రేణులతోని నాయకులతోని పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నుండి భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఈ సందర్భంగా పెద్దపల్లి జెండా చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పెద్దపల్లిలో అవినీతి పాలన కొనసాగుతుందని దాసరి మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి దోచుకోవడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని ఆరోపించారు మున్సిపల్ భవనానికి ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లోనే శంకుస్థాపన చేయడం జరిగిందని అలాంటిది ఇంతవరకు మళ్లీ మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో శంకుస్థాపన చేశారని అన్నారు పెద్దపల్లి కూరగాయల మార్కెట్ తరలించే ప్రయత్నంలో మనోహర్ రెడ్డి ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే కూరగాయల మార్కెట్ ఎక్కడికి తరలించబోమని తైబజార్ వల్ల చిన్న చిన్న వ్యాపారులు నష్టపోతున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తైబజారును ఎత్తేస్తామని అన్నారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఉన్నచోట కోర్టు ప్రాంగణం ఉండాలని అలాంటిది కన్నాలకు తరలించి దాసరి మనోహర్ రెడ్డి భూములకు విలువ పెంచుకోవాలని అక్కడికి తరలించాలని చూస్తున్నారని ప్రజలకు తెలిపారు జిల్లా కేంద్రమైనటువంటి పెద్దపల్లిలో బస్సు డిపో లేకపోవడం హాస్యాస్పదమని బైపాస్ రోడ్డు లేకపోవడం మనోహర్ రెడ్డి పాలనకు నిదర్శనం అన్నారు పెద్దపల్లి ప్రజలు ఆశీర్వదించి వచ్చే అసెంబ్లీ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే బస్సు డిపో తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కలిగిస్తామని అన్నారు రైతులకు ఇలాంటి కట్టింగు లేకుండా వడ్లుకొనే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణిలో అనేకమైన రైతుల బాధలను చూడలేకపోతున్నామని రానున్న రోజుల్లో కాంగ్రెస్ హయాంలో ధరణి ఎత్తేస్తామని తెలిపారు పెద్దపల్లి పట్టణంలో ఇల్లు కట్టుకోవాలంటే లక్షల కంగా మున్సిపల్ పర్మిషన్లకే వసూలు చేస్తున్నారని సామాన్యులు ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారని నియోజకవర్గంలో ఒక్కరికి కూడా పేదలకు డబల్ బెడ్ రూములు ఇచ్చిన దాఖలు లేవని అప్పట్లో కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన భూములలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్లను నిర్మించి ఇప్పటివరకు కూడా లబ్ధిదారులకు అందించలేదని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బిజెపి పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వచ్చే అసెంబ్లీ ఎలక్షన్లలో పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సహజ సంపాదన కుళ్ళదొరని అలాగే పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ దాసరి మమతారెడ్డి కరోనా సమయంలో ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పుడు ఓట్ల కోసం ఇంటింటి ప్రచారంలో మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే పెద్దపల్లి ని అభివృద్ధి చేసి చూపిస్తామని కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కాంగ్రెస్ ప్రభుత్వంతో బిఆర్ఎస్ మీద పోటీ సిద్ధమై కలిసి నడుస్తుందని తమ పాలనలో దోచుకోవడంలో దాచుకోవడంలో శ్రద్ధ కాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు అనంతరం ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా సిపిఐ నాయకులతో కలసి పెద్దపల్లి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించిన కాంగ్రెస్ పార్టి అభ్యర్థి చింతకుంట విజయరమణారావు ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు సుదీప్ చాకొటే పెద్దపల్లి మాజీ ఎమ్మెల్లే బిరుదు రాజమల్లు ఏలువాక రాజయ్య గోపగోని సారయ్య గౌడ్ ఎడవెల్లి జైపాల్ రెడ్డి కోట శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టి కుటుంబసభ్యులు సిపిఐ నాయకులు తాంద్ర సదానందం బాలసాని లెనిన్ కాంగ్రెస్ పార్టి శ్రేణులు అంతటి అన్నయ్య గౌడ్ మినుపాల ప్రకాష్ రావు భూతగడ్డ సంపత్ నుగిల్ల మల్లయ్య ఊట్ల వరప్రసాద్ సయ్యద్ మస్రత్ సర్వర్ పాషా యాట దివ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షులు మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సర్పంచులు కౌన్సిలర్స్ ఎంపిటీసీలు మహిళ యూత్ విద్యార్థి విభాగ నాయకులు జిల్లా మరియు మండల అనుబంధ సంఘాల నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు మాజీ కౌన్సిల్లర్స్ మరియు నియోజక వర్గ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు.

# 23- రామగుండం రిటర్నింగ్ కార్యాలయాన్ని పరిశీలించి తనిఖీ చేసిన రాజేష్ సింగ్ రానా ఐఏఎస్

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 10/అక్షరం న్యూస్:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల సాదారణ పరిశీలకులు రాజేశ్ సింగ్ రాణా ఐఏఎస్ శుక్రవారం,నవంబర్ 10 రోజున 23-రామగుండం రిటర్నింగ్ కార్యాలయానికి విచ్చేసి ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసి,పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పర్యవేక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సి విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదుల రిజిస్టర్, క్షేత్ర స్థాయిలో ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్, స్టాటిక్స్ బృందాల పనితీరును పరిశీలించి తగిన సూచనలు చేశారు.సి-విజిల్,ఎన్.జీ.ఆర్.ఎస్., కాల్ సెంటర్, సోషల్ మీడియా డాటా, అనుమానాస్పద బ్యాంక్ స్టేట్మెంట్స్, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, వి.ఎస్.టి. టీమ్ ల వివరాలు,1950 టోల్ ఫ్రీ నెంబర్,రామగుండం కంట్రోల్ రూమ్ 18004256521 టోల్ ఫ్రీ నెంబర్, రిజిస్టర్ లను పరిశీలించారు. నియోజకవర్గం లోని స్టాటిక్ సర్వే లెన్స్, వీడియో సర్వేలెన్స్ బృందాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.నామినేషన్ ప్రక్రియ, వెరిఫికేషన్ రూమ్,నోటీస్ బోర్డ్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికలకు సంబంధించిన ఏదైనా విషయాలు తెలియజేయదలుచుకుంటే వారిని సంప్రదించవలసిం దిగా ఎన్.టి.పి.సి. గెస్ట్ హౌస్,జ్యోతిభవన్ లో సాయంత్రం 5 నుంచి 6 గంటలకు లోపు అందుబాటు లో ఉంటారాని,ఫోన్ నెంబర్:8333894668,లాండ్ లైన్ నంబర్: 08728-293166 ల సంప్రదించగలరని ఎన్నికల సాదారణ పరిశీలకులు రాజేశ్ సింగ్ రాణా ఐఏఎస్




ద్వారా తెలియజేశారు. తదనంతరం ఎన్నికల సాదారణ పరిశీలకులు రాజేశ్ సింగ్ రాణా ఐఏఎస్ జిల్లా కలెక్టర్,పెద్దపల్లి తో కలిసి జిల్లా ఎలెక్షన్ నిర్వహణ కేంద్రాన్ని సందర్శించి తగిన సూచనలు చేశారు.తదనంతరం ఎన్నికల సాదారణ పరిశీలకులు పాలకుర్తి మండలం వేమునూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రంని,గోదావరిఖని లోని పోలింగ్ కేంద్రం నెం.164 ని సందర్శించి ఎన్నికల నిర్వహణపై తగిన సూచనలు చేశారు.

# టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి బహిరంగ సభకు 20 వేల మందితో బైక్ ర్యాలీ

- సింగరేణి కంపెనీని దివాలా తీస్తున్న సీఎం కేసీఆర్
- కొత్త బొగ్గు గనులు ఒకటి కూడా ప్రారంభించలేదు
- తెలంగాణను ఇచ్చింది సోనియమ్మ
- కాంగ్రెస్ను ఆదరించండి గెలిపించండి
- ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్10/అక్షరం న్యూస్:** నవంబర్ 30న జరగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శనివారం నేడు గోదావరిఖని సింగరేణి స్టేడియం లో జరిగే బహిరంగ సభకు వస్తున్న సందర్భంగా ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ టీ జంక్షన్ నుండి స్టేడియంలో జరిగే బహిరంగ సభకు 20వేల మందితో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్ తెలిపారు.30న జరిగే ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను ప్రజలు గెలిపించాలని కోరారు. శుక్రవారం గోదావరిఖని దుర్గా నగర్ లోని ఓ ప్రైవేట్ మినీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో నిర్మించిన నాగార్జునసాగర్ డ్యాం, ప్రాణహిత,చేవెళ్ల,కాటన్ బ్యారేజ్ చెక్కుచెదరకుండా ఇప్పటికి ఉన్నాయని టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సీఎం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మూడు పిల్లర్లు కుంగిపోయాయని అవినీతి అక్రమాలు జరిగాయని ఆయన అన్నారు.సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు 70 వేల మంది సకల జనుల సమ్మె చేస్తే తెలంగాణ సిద్ధించిందని 2018 ఎన్నికల్లో సీఎం కేసీఆర్ బెల్లంపల్లి చెన్నూరు సభలో 10 కొత్త బొగ్గు గనులను ప్రారంభించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రకటించారని ఇప్పటివరకు ఒక్క కొత్త బొగ్గు గని కూడా ప్రారంభించలేదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ పచ్చి అబద్ధాలు కోరు అని సింగరేణిలో మారుపేరులతో పని చేస్తున్న కార్మికుల పేర్లు మార్పు చేస్తానని చెప్పి ఇప్పటివరకు చేయలేదని కాంగ్రెస్ హయాంలోనే 49 శాతం షేర్లు బొగ్గు వాటా ఉందని ఆరోపించడం సరైంది కాదన్నారు.కేసీఆర్ గతంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రావిడెంట్ ఫండ్ కార్మికులకు చెల్లించలేదని 40 లక్షల మంది కార్మికుల కడుపు కొట్టాడని సింగరేణి సంస్థ దివాలా తీస్తూ కోట్లాది రూపాయలు సంస్థ నిధులను వాడుకుంటున్నాడని తీవ్రస్థాయిలో విమర్శించారు. సీఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీతో అంట కాగుతున్నారని వారిద్దరు ఒకటేనని పైకి మాత్రం ఆరోపించుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు.సింగరేణి పై సీఎం కేసీఆర్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని లాభాల బాటలో నడిచే సింగరేణిని నష్టాలు తెస్తున్నారని 42 వేల కోట్ల అప్పు ఉందని జెన్కో నుండి 42 వేల కోట్ల నిధులు రావాల్సి ఉన్న నయా పైసా కూడా ఇవ్వడం లేదని ఆ పార్టీ పెద్దపల్లి ఎంపీ బల్క సుమన్,నిజామాబాద్ ఎంపీ కవిత లు ఉన్నప్పటికీ సింగరేణి బొగ్గు బ్లాక్లు రైతు చట్టాలకు ప్రైవేటీకరణ కు అనుకూలంగా ఓట్లు వేశారని ఆరోపించారు. 30 వేల కోట్లు సింగరేణి దగ్గర ఉంటే కొత్త గనులు వచ్చేవని బొగ్గు గనుల ప్రైవేటు కరణ ఆపాలని అసెంబ్లీలో తీర్మానం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.ఇందారం ఓసిపి భూపాల్ పల్లి సత్తుపల్లి సమంత సి ఎస్ పి శ్రావణపల్లి ఓపెన్ కాస్ట్ గనులను ప్రైవేటుపరం చేశారని ప్రైవేటీకరణకు అనుకూలంగా మోడీతో అంట కాగుతూ కాంగ్రెస్ ని ఆరోపించడం సరైంది కాదన్నారు.బిజెపి బి ఆర్ ఎస్ లోపాయికార ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్తగా బొగ్గు గనులనుప్రారంభించడం కాంట్రాక్ట్ కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు ఇప్పించడం చేస్తామని అన్నారు.నేడు జరిగే బైక్ ర్యాలీని అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు కార్మికులు ఐఎన్టీయూసీ కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని రేవంత్ రెడ్డి బహిరంగ సభకు భారీగా తరలి రావాలని ఆయన కార్యకర్తలకు కాంగ్రెస్ నాయకులకు అనుబంధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కేంద్ర రాష్ట్ర నాయకులు నరసింహారెడ్డి పి ధర్మపురి వడ్డేపల్లి దాస్ అక్బర్ అలీ జగన్ సాగర్ కమలద్దీన్ సదానందం సమ్మయ్య కార్పొరేటర్ శంకర్ నాయక్ ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నిర్ణయమే నా నిర్ణయం..

- ప్రాణమున్నంత వరకు సిద్దాంతాన్ని వదిలిపెట్టను
- కార్యకర్తలకు అండగా ఉంటా..
- బిజెపి నేత సురేష్ రెడ్డి..



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్10 అక్షరం న్యూస్:** బిజెపి పెద్దపల్లి అసెంబ్లీ టికెట్ రాలేదని కొంత నిరాశ చెందినప్పటికీ పార్టీ నిర్ణయాన్ని శిరసావహిస్తానని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, 13యేళ్ళుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఏదో ఒకరూపంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నానన్నారు. తనపై అభిమానంతో ఎంతో మంది యువకులు, కార్యకర్తలు తనకు వెన్నుదన్నుగా నిలిచి నడిపించడం సంతోషంగా ఉందన్నారు. ప్రాణమున్నంత వరకు బిజెపి సిద్ధాంతాన్ని వదిలిపెట్టబోనని, పార్టీ నిర్ణయమే తన నిర్ణయమని, పార్టీ లైన్ దాటే ప్రసక్తే లేదని తెలిపారు. బిజెపి క్యాడర్ బేస్ పార్టీయని, దేశ హితమే లక్ష్యంగా ఎంతోమంది కార్యకర్తలు అనేక త్యాగాలు చేశారని గుర్తు చేశారు. అలాంటి గొప్ప పార్టీలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి కార్యకర్తలకు అండగా ఉంటూ, పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని భరోసా కల్పించారు.

## ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనిల్



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 10 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యమ అనిల్ ను నియమించారు. మంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా నియామక పత్రం అందించారు. తన నియామకానికి సహకరించిన మంథని శాసన సభ్యులు శ్రీధర్ బాబు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, టిపిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు విజయరామణారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు కొమ్ము అభిలాష్ లకు అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.

## గాయత్రి జూనియర్ కళాశాలలో వ్యాసరచన పోటీలు



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 10 అక్షరం న్యూస్:** గాయత్రి జూనియర్ కళాశాలలో శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో భాగంగా నేటి సమాజంలో విద్యార్థి బాధ్యత అనే అంశంపై నిర్వహించగా స్థానిక పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల వివిధ పాఠశాలలకు చెందిన తొమ్మిది మరియు పదవ తరగతి విద్యార్థులు పాల్గొని వారి యొక్క ప్రతిభాపాటవాలను ప్రదర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్లంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ సురేష్ మరియు వెంకట్గారు అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది

## కడియం భారీ మెజార్టీతో గెలవాలని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు



**జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) నవంబర్ 10 :** స్టేషన్ఘన్పూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి భారీ మెజార్టీ తో గెలుపొందాలని కోరుతూ శుక్రవారం మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో గడి మైసమ్మకు, దుర్గమ్మకు కెసిఆర్ ముచ్చటగా మూడోసారి సీఎం కావాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులుప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వాళ్లకు వేడుకున్నారుఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ గ్రామ పెద్దలు దొరగొల్ల యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు గన్నోజు మధు, మాజీ అధ్యక్షుడు దామర వెంకన్న రఘునాథపల్లి మండల్ సోషల్ మీడియా ఇన్చార్జి జోగు శ్రీకాంత్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పండుగ ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచ్ కాసర్ల లక్ష్మయ్య,నూనె ఉప్పలయ్య,మల్కాపురం కుమార్, యాదగిరి, నారాయణ, దేవులు,రాములు నరసయ్య,నవీన్, రాజయ్య, ఎల్లయ్య, ప్రభాకర్,సమ్మయ్య చంద్రరావు ,కిషన్ రావు ,ఎండి కమురుద్దీన్,గట్టయ్య, ఆంజనేయులు,లక్ష్మయ్య శ్రీనివాస్ ,అబ్దుల్లా,యాకన్న యూత్ నాయకులు ,పండుగ శేఖర్, ఉదయ్,రమేష్, మహేష్ ,సృజన్ రంజిత్ సురేష్, ఎండి రబ్బాని, నాగరాజు, రాము,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీకే ప్రజల పూర్తి మద్దతు

- వట్టినాగులపల్లి కాంగ్రెస్ నాయకులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 10/ అక్షరం న్యూస్:** ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని మరోసారి స్పష్టమవుతుందని, ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని రానున్న ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని వట్టినాగులపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నేత గణేష్ సింగ్ వెల్లడించారు. నార్సింగి మున్సిపల్ వట్టినాగులపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. వట్టినాగులపల్లి రహదారి 100 అడుగుల రోడ్డు పూర్తి చేయలేకపోయారన్నారు. రోడ్డు వెడల్పులో బాధతులకు ప్లాట్లు రాకనే పాయె, విప్రో బాధితులకు న్యాయం జరగానే లేదన్నారు. రెడిమిక్స్ క్రషర్లు ఉసేలేదన్నారు. ఇంకా ఏం మోహం పెట్టుకోని ప్రకాష్‌గౌడ్ గ్రామంలోకి వస్తారో బీఆర్ఎస్ నాయకులూ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మొద్దు ధర్మపురి ముదిరాజ్, శిశుపాల సింగ్, కొండే శైలుయాదవ్, సురేష్‌యాదవ్, బుడల రాములుముదిరాజ్, సాయి, కిషోర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామన్నారు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 10/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని నార్సింగి మున్సిపల్ కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ అన్నారు. వట్టినాగులపల్లిలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలంతా కాంగ్రెస్ పట్టం కట్టాలని రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒకటేనన్నారు. ప్రజలను మోసం చేస్తు తమ సొంత ప్రయోజనాల కోసం పాకులాడుతున్నారన్నారు. ప్రజలను గాలికి వదిలేసి అవినీతి రాజకీయాలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. రాజేంద్రనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రచారకన్వీనర్‌గా బొల్లిశెట్టి రంగారావు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 10/ అక్షరం న్యూస్ :** పార్టీ సీనియర్ నాయకులు, భద్రాచలం నియోజకవర్గంనకు సుపరిచితులైన బొల్లి శెట్టి రంగారావును శుక్రవారం నాడు భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు నియోజకవర్గ పర్యటన ప్రచార కన్వీనర్ గా నియమిస్తూ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ తాతా మధుసూదన్ ఉత్తర్వులు జారీ చేశారు. బొల్లిశెట్టి రంగారావు ఈరోజు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు పర్యటన కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఉద్దేశంతో ఈ నియామకం చేపట్టినట్లు ఎమ్మెల్సీ మధుసూదన్ తెలిపారు తనకు ప్రచార కన్వీనర్ గా ప్రచార బాధ్యతలు అప్పగించినందుకు బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావుకు, ఎమ్మెల్సీ, భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ తాత మధుసూదన్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రంగారావు ఈ సందర్భంగా రంగారావు తెలిపారు. తనకు పార్టీ అప్పగించిన బాధ్యత తూచా తప్పకుండా అమలు చేసి అభ్యర్థి వెంకటరావు గెలుపు కృషి చేస్తానని తెలిపారు.

# కాంగ్రెస్‌ను ఆదరించండి.... శ్రీధర్ బాబు ను గెలిపించండి

**- సెంటినరీ కాలనీ లో దుద్దిళ్ల శీను బాబు ప్రచారం**

**- మిర్చి వేస్తు , ఇస్త్రీ చేస్తూ వినూత్న ప్రచారం**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 10 అక్షరం న్యూస్:** అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, మంథని ఎమ్మెల్యే గా దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను గెలిపించాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు కోరారు. సెంటినరీ కాలనీ లో మంథని ఎమ్మెల్యే గా శ్రీధర్ బాబు ను గెలిపించాలని షాపింగ్ కాంప్లెక్స్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. షాపింగ్ కాంప్లెక్స్ లో ప్రతి షాప్ దగ్గరికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. మిర్చి బండి దగ్గర మిర్చి వేస్తూ, ఇస్త్రీ షాప్ లో ఇస్త్రీ చేస్తూ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి ,రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని ప్రజలకు తెలిపారు . ఆరు గ్యారంటీ లో బాగంగా మహాలక్ష్మి పథకం ద్వారాప్రతి మహిళకు ప్రతి నెల రూపాయలు 2500,గ్యాస్ సిలిండర్ 500 రూపాయిలు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు . గృహ జ్యోతి పథకం ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి 5 లక్షలు అందించనున్నట్లు,యువ వికాస పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, చేయూత పింఛన్ ద్వారా ఆసరా పెన్షన్ 4,000/- రూపాయలకు పెంపు కల్పించనుందని,రైతు బరోసా పథకం ద్వారా రైతులకు కౌలు రైతులకు రూ.15000, వ్యవసాయ కూలీలకు .12000 అందించనున్నట్లు ప్రజలకు వివరిస్తూ శ్రీధర్ బాబు ను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి మంథని ఎమ్మెల్యే గా శ్రీధర్ బాబు ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యూత్ కాంగ్రెస్, బిసి సెల్, ఎస్సీ సెల్ నాయకులు,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాచలం ప్రాంత సమస్యలను తీర్చి,అభివృద్ధి చేసేది కాంగ్రెస్ పార్టీయే...

**- ప్రతి ఇల్లు కాంగ్రెస్ తోనే,ప్రతి మనిషి పొదెం వీరన్న తోనే...**

**- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలకు ప్రజలలో విశేష స్పందన...**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 10 /అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య విజయాన్ని కోరుకుంటూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో భద్రాచల పట్టణ రామాలయ ప్రాంతంలో విస్తృతంగా ప్రచార చేయడం జరిగింది.రామాలయ ప్రాంతంలోని 136 137,138 బూతులలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తనయుడు పొదెం మధుచంద్ర కూడా పాల్గొనడం జరిగింది.గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారెంటీలను వివరించి, గోదావరి వరదల వల్ల ఇక్కడి ప్రాంతం ప్రజలు నష్టపోతున్న, పట్టింపు లేకుండా, నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్న టువంటి ఈ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి ఆయనను గెలిపించి మన ప్రాంత సమస్యలు తీర్చుకునేందుకు ముందుకు రావాలని ప్రజలకు కోరడం జరిగింది. ఈ ఎన్నికల ప్రచారంలో....కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, చెంచు సుబ్బారావు, దారా తరుణ్ మిత్ర, రాస మల్ల రాము, బలబద్రి మణికంఠ,మహిళా కాంగ్రెస్ నాయకులు బొంత రమణ,రూప దేవి,శిల్ప,చిట్టి,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించండి

**-బీఆర్ఎస్ తోనే..అభివృద్ధి సాధ్యం...**

**-ఇంటింటికి సంక్షేమ పథకాలు**

**- పనిచేసే బీఆర్ఎస్ ను ఆదరించండి**

**-వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే**

**-కేసీఆర్ గారిని గెలిపించి హ్యాట్రిక్ సీఎం చేద్దాం**

**-మంథని లో పుట్ట మధన్న గారినే గెలిపిద్దాం**

**-ప్రచారం లో పుట్ట శైలజ**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 10 అక్షరం న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయితీ రాం నగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను మంథని మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గని ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి, ప్రజలకు తెలియజేస్తూ, బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో తెలిపి, కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూకర్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాదరవేన శారద కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శంఖేషి రవీందర్, సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని.ప్రశాంత్, వార్డ్ మెంబెర్ చిట్టవేన స్వప్న తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలోని సృజనాత్మకతను వెలికితీతలో కృష్ణవేణి ముందంజ

- ఎంఈఓ పల్లెపాటి సంపత్ రావు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 10 అక్షరం న్యూస్:** పిల్లలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృష్ణవేణి పాఠశాల ముందు వరసలో ఉంటుంది అని మండల విద్యాధికారి పల్లెపాటి సంపద రావు అన్నారు.. శుక్రవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో స్ ల్ సీ ( స్టూడెంట్ ల్ ఈ డి కాన్ఫరెన్స్ ) కార్యక్రమంను సాయిరాం గార్డెన్స్ వేదికగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం నకు కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిలుగా రామగిరి మండల విద్యాధికారి పల్లేపాటి సంపత్ రావు , లీడ్ అకాడ మిక్ మేనేజర్ ఐశ్వర్య పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మండల విద్యాధికారి మాట్లాడుతూ పిల్లలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృష్ణవేణి పాఠశాల ముందు వరసలో ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు చేసిన ఆక్టివిటీస్ కూడా చాలా బాగున్నాయని, వీటిని తయారుచేయడం లో ఉపాధ్యాయునిల పాత్ర ఎంత వుందో అంతకంటే విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర ఎక్కువ అని, ఇలాంటి కార్యక్రమం నకు ప్రతి పేరెంట్ సహకారం అందించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయ సాధనకు పునరంకిదం అవుదాం

- కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అన్నకు విప్లవ జోహార్లు.
- సిపిఐ (ఎంఎల్ )న్యూ డిమాక్రాసి



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 10/ అక్షరం న్యూస్:** శుక్రవారం స్థానిక గోదావరిఖని లోని తిలక్ నగర్ ఆఫీస్ లో సిపిఐ (ఎంఎల్) న్యూ డిమాక్రాసి ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కామ్రేడ్ చంద్రపుళ్ళరెడ్డి 39వ వర్ధంతి సభ జరిగింది అన్నారు. ముందుగా కామ్రేడ్ సిపి రెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సభకు ముఖ్య అధితులుగా సిపిఐ (ఎంఎల్) న్యూ డిమాక్రాసి పెదపల్లి జిల్లా కార్యదర్శి కే. విశ్వానాథ్ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు మాతంగి రాయమల్లు పాలుగోని మాట్లాడుతు రివిజన్ నిజానికి వ్యతిరేకంగా పోరడాలని దున్నేవానికి భూమి దక్కాలంటే ప్రతిఘటన పోరాటాలే శరణ్యమని వారు అన్నారు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి పీడిత తాడిత ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని భూమి బుక్తి పీడిత ప్రజల విముక్తి కోసం చంద్ర పుల్లారెడ్డి ఉద్యమించారని నూతన ప్రజాస్వామ్య విప్లవ సాధన కోసం అంకితమయ్యారని. కావున కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ఆశయ సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నేడు బిఆర్ఎస్. బిజెపి కాంగ్రెస్ లు అధికారం కోసం అడ్డదారులు తొక్కు తున్నారని, అధికార%శీ% కోసం ఉచిత పథకాలు ఇస్తామని,నేడు ప్రజలను మభ్యపెడుతున్నాయని కావున పాలకవర్గ పార్టీ లు ప్రజలను దోచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయని వారు ఆరోపించారు. కావున పాలకవర్గ పార్టీలను ఓ డించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఈదునూరి రామకృష్ణ, రాములు, ప్రసాద్, పోషమల్లు సంపత్, రత్న కుమార్, చింతల శేఖర్, యాకాయ్య, రాయపోశం, పిఓడబ్ల్యు నాయకురాలు లావణ్య, మల్లయ్య, రాజేష్, ముత్తయ్య, బాణయ్య తదితరులు పాలుగోన్నారు.

# చివరి రోజు 26 నామినేషన్ల నామినేషన్ల స్వీకరణ









-రామగుండం రిటర్నింగ్ అధికారి..జె.అరుణశ్రీ

**గోదావరిఖని ప్రతినిధి/(రామగుండం నియోజక వర్గం) నవంబర్ 10/అక్షరం న్యూస్:** 23-రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో శుక్రవారం రోజు 26 నామినేషన్లు స్వీకరించినట్లు రామగుండం రిటర్నింగ్ అధికారి(అర్.ఒ.) జె.అరుణశ్రీ ఒకప్రకటనలో తెలిపారు. 23-రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మంచికట్ల దయాకర్,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరుపున 1, మంచికట్ల దయాకర్,స్వతంత్ర అభ్యర్థి-1, పరువెల్లి జీవన్ రావు,జనశంఖారావం పార్టీ తరుపన -1, ప్రశాంత్ ఈదునూరి స్వతంత్ర అభ్యర్థి-1, పెద్దపల్లి సందీప్ స్వతంత్ర అభ్యర్థి-1, రాజ్ కుమార్ పులిపాక,ధర్మసమాజ్ పార్టీ తరుపున-1, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ పార్టీ తరుపున-2, అంబటి నరేష్ యాదవ్, బహుజన్ సమాజ్ పార్టీ తరుపున-1, గజేల్లి వెంకటేశ్వర్ రావు,స్వతంత్ర అభ్యర్థి-1, కోరుకంటి చందర్, భారత రాష్ట్ర సమితి పార్టీ తరుపున-2, కందుల సంధ్యారాణి, భారతీయ జనతా పార్టీ తరుపున-1, దూట రాజు, ప్రజారాజ్య సమితి పార్టీ తరఫున 2 నామినేషన్లు దాఖలు, బోదాస్ చంద్రశేఖర్, స్వతంత్ర అభ్యర్థి-1, నిలకంటి రాము స్వతంత్ర అభ్యర్థి-1, ఇరుకుల్ల రాజనర్సయ్య, స్వతంత్ర అభ్యర్థి-1, గొర్రె రమేష్, తెలంగాణ లేబర్ పార్టీ తరఫున 3 నామినేషన్లు దాఖలు, తమ్మనవేని రాజ కొమురయ్య, స్వతంత్ర అభ్యర్థి-1, సామల అరవింద్, అలియాన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ పార్టీ తరఫున-1, దాసరి కోటేశ్వర్ రావు, స్వతంత్ర అభ్యర్థి-1,పెద్దపల్లి సాయి కుమార్,స్వతంత్ర అభ్యర్థి-1, గంధ్ర విజయ లక్ష్మి,స్వతంత్ర అభ్యర్థి-1. శుక్రవారం చివరి రోజు మొత్తం 21 అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా మొత్తంగా చివరి రోజు అధికంగా 26 నామినేషన్ లు దాఖలు చేయడం జరిగిందని 23-రామగుండం ఎన్నికల రిటర్నింగ్ అధికారి (అర్.ఒ.) జె.అరుణ శ్రీ తెలిపారు.

## మొగిలిచర్లలో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి...



**వరంగల్ జిల్లా/గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి శ్రీమతి చల్లా జ్యోతి అన్నారు. శుక్రవారం వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామంలో ఇంటింటికీ వెల్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు బీఆర్ఎస్ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని అన్నారు. గతంలో ఉన్న నాయకులు చేసిన అభివృద్ధి, ఇప్పుడు ఉన్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. గ్రామాల్లో ఇతర పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అధిష్టానం వద్ద కొట్లాడి ఎక్కువ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న చల్లా ధర్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తమ నాయకుడు చల్లా ధర్మారెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని దండంపెట్టి వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, నాయకులు,కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిని జిల్లాకేంద్రానికి దీటుగా అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించి మరో అవకాశం కల్పించండి






**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 10/అక్షరం న్యూస్:** నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి తనను భారీ మెజారిటీ తో మరొక్కసారి గెలిపించాలనిఎల్లారెడ్డి బి ఆర్ ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ అన్నారునామినేషన్లచివరి రోజైన శుక్రవారం తన ఫామ్ హౌస్ నుండి మాజీ ఎమ్మెల్యే జనార్ద న్ గౌడ్, మాజీ మత్రి నేరెళ్ల ఆంజనేయులు తన ముఖ్యమైన అనుచరులతో కలిసి పా దయాత్రగా నడుచుకుంటూఎన్నికల రిట ర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకు న్నారు అనంతరం అక్కడికి వచ్చిన ప్రజల కు అభివాదం తెలుపుతూ ఎన్నికల రిట ర్నింగ్ అధికారి కార్యాలయంలోనికి వెళ్లారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రభాకర్ కు తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు అ నంతరం మీడియా పాయింట్ వద్దకు చేరు కొని మీడియాతో మాట్లాడుతూ నియోజ కవర్గ ప్రజలు ప్రతిపక్ష పార్టీల మోసపూరిత ప్రలోభాలకు లోను కావద్దనీ ఎన్నికల్లో తన ను ఆశీర్వదిస్తే నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసి జిల్లా కేంద్రానికి ధీటుగా అభి వృద్ధి పరుస్తానని యువత భవుష్యత్తుకు బాసటగా ఉంటానని అన్నారు గత పాలకు లు 60 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రా న్ని అధోగతి పాలు చేశారని, కేసీఆర్ పాల నలో అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దే శానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అట్టడు గు, పేద, బడుగు, బలహీన మైనారిటీ వర్గా ల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ పథ కాలను ఇంటింటికి చేరుస్తుందని గుర్తు చే శారు గ్యారంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యా రంటీ పథకాలను తీసుకుని వచ్చి ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నా రుఈ కార్యక్రమంలో బి.ఆర్. ఎస్. నాయ కులు మాజీ మంత్రి నేరెళ్ళ ఆంజనేయులు తానాజీరావ్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మ న్ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి ఆది మూలం సతీష్ గుప్తా ఇమ్రాన్ సాజిద్ మ హ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిచర్లలో బీఆర్ఎస్‌లో చేరికల జోరు..

**- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా..**



**వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచెర్ల గ్రామంలో బి.ఆర్.ఎస్.గ్రామ అధ్యక్షులు అచ్చ మధుకర్, డివిజన్ యూత్ అధ్యక్షులు బొమ్మ ఉజ్వల్,మాజీ మార్కెట్ చైర్మన్ చింతల సదానందం, నాయకులు గజ్జి రాజు బెజ్జాల వెంకటేశ్వర్లు భూతం సుధాకర్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని వీడుతూ పలువురు యూత్ నాయకులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాగరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటేసే పరిస్థితుల్లో లేరని, బిజెపికి క్యాడర్ లేదని రానున్న ఎన్నికల్లో ఆ రెండు పార్టీలో అడ్రస్ తెలంగాణలో గల్లంతవ్వడం ఖాయమని అన్నాడు. పార్టీపై నమ్మకంతో చేరిన వారందరికీ ఎల్లప్పుడు పార్టీ అండగా నిలుస్తున్నాడు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపాడు.పార్టీలో చేరిన వారిలో కొత్తపెల్లి రమణ కాంగ్రెస్ వరంగల్ యూత్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ, యూత్ నాయకులు చీర్ల వీరేష్, రాయరాకుల సుభాష్, కొత్తపెల్లి అఖిల్, రాయరాకుల నరేష్, రాయరాకుల సాయికుమార్ ,నరిగే సాంబ, మద్దెల బన్నీ, కొత్తపెల్లి మురళి, బిక్షపతి, రాయపూడి రాకేష్, కోరే సురేందర్, సుధాకర్, రావుల సాయి కృష్ణ, నకినేని భరత్, రాయరాకులు నరేందర్, నగనబోయిన నాగరాజు ,గణపతి లతోపాటు 50మందికి పైగా చేరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భద్రాద్రికి భవిష్యత్తు ఎర్రజెండానే..

**- వేకువ జామునే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన కారం పుల్లయ్య**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /నవంబర్ 10 /అక్షరం న్యూస్ :**

భద్రాచలం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కొరకు అరాచకాలు దందాలు లేని ప్రశాంత భద్రగిరి నిర్మాణం కొరకు సుత్తి కొడవలి చుక్కపై ఓటు వేసి భద్రాద్రి భవిష్యత్తుకి ఎర్రజెండాను అండగా నిలపాలని సిపిఐ ఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య కోరారు. భద్రాచలం పట్టణంలో వేకువ జామునే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన కారం పుల్లయ్య కాలేజీ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ సున్నం రాజయ్య కుంజా బుజ్జి పోరాటాల వారసత్వంతో రాజకీయాల వచ్చిన తనను ఎన్నికలలో గెలిపించాలని కోరారు.భద్రాచలాని వరద నుండి కాపాడేందుకు సిపిఐఎం దగ్గర నిర్దిష్ట ప్రణాళిక ఉందని రానున్న రోజుల్లో ప్రజలను ఐక్యం చేసి ముప్పు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. భద్రాచలం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి రమేష్ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ఆశాజ్యోతి శ్రీధర్ బాబును గెలిపించాలి

**-ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 10 అక్షరం న్యూస్:** బలహీన వర్గాల ద్రోహి కెసిఆర్ కి ప్రజాక్షేత్రంలో ఓటు తో బుద్ది చెప్పాలి బహుజనుల ఆశ జ్యోతి శ్రీదర్ బాబు గని బారి మెజార్టీ తో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్.. శుక్రవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోనే ఐఎన్టీయూసీ కార్యాలయంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మొన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన బారాస అధినేత కేసిఆర్ మాట్లాడుతూ ఇక్కడ బీసీ బిడ్డకు అవకాశం ఇచ్చారని బీసీలందరు ఓటేయాలని చెప్పడం నిజంగా సిగ్గుచేటు అని దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా బీసీలను అణగదొక్కి బహుజనులకు అన్యాయం చేసి దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసి ఎన్నికల సమయంలోనే సంక్షేమ పథకాల పేరుతో మాయమాటలతో కల్లబొల్లి మాటలతో పిట్టలదొర మాటలతో ప్రజలను పక్కదోవ పట్టించే కేసీఆర్కు ప్రజాక్షేత్రంలో ఓటుతో బుద్ధి చెప్పి ఈ ప్రాంతంలో అజాతశత్రువుగా మచ్చలేని నాయకుడిగా చదువుకున్న వ్యక్తిగా మంథని ప్రాంతాన్ని చదువుల తల్లికి నిలయంగా మార్చిన ఏఐసీసీ కార్యదర్శి మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి చేతి గుర్తు మీద ఓటు వేసి కేసిఆర్ కు బుద్ధి చెప్పాలని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి గిఫ్ట్ గా ఇవ్వాలని శ్రీధర్ బాబు గారు అనేకమంది బహుజన నాయకులను తయారు చేయడమే కాకుండా చదువు విషయంలో ఉద్యోగ విషయంలో వైద్యం విషయంలో ప్రతి అంశంలో కూడా బహుజన పక్షాన నిలబడ్డ బహుజన నాయకుడు శ్రీధర్ బాబు గారిని అవడానికి అగ్రవర్ణం అయినా కూడా ఆయన ఆలోచన విధానం ఎప్పుడు ప్రజల కోసమే ఉంటుందని అన్నారు కాబట్టి మంథని నియోజకవర్గ ప్రజలంతా కూడా ఈనెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో చేతి గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీ శ్రీధర్ బాబు గారిని గెలిపించి అరాచక పాలనకు దొర గడీల పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రామగిరి మండల అధ్యక్షులు బండారి సదనందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రొడ్డ బాపు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్, మంథని డివిజన్ అధ్యక్షులు రవితేజ గౌడ్,మంథని మండల బిసి సెల్ అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి జంగాపల్లి రవి, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్,గ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షులు గట్టు విజయ్, అరుణ్ కుమార్,మాటేటి సాగర్ రాములు,చెవుల కోటి,వీరవేణి రాజమౌళి గౌడ్, మామిడి హరీష్,మాసా అశోక్,బండారి ప్రసాద్, కషెటి తిరుపతి,కొలిపాక తిరుపతి,ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు కెసిఆర్ సముచిత స్థానం కల్పించారు





**- రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 10/అక్షరం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ముస్లింలకు సముచిత స్థానం కల్పిస్తున్నరని రామగుండం ఎమ్మెల్యే,బీ.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 41,49 డివిజన్ల పరిధిలోని అశోక్ నగర్, గాంధీనగర్ లో బీఆర్ఎస్ పార్టీ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి,ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శుక్రవారం ముస్లిం మైనార్టీలను కలుసుకున్నారు.ఆత్మీయంగా పేరుపేరునా పలకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ముస్లింల విద్య కోసం మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసారని,రంజాన్ రోజున రంజాన్ తోఫాలను అందిస్తున్నారని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వం మతకల్లోలాలు లేని శాంతియుత పాలన సాగిస్తుందని ముస్లిం మైనారిటీల కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు.ఈనెల 30నజరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీమెజార్టీ తో గెలిపించాలని,కేసీఆర్ ని హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రంలో శాంతియుత పాలనకుసహకరించాలని కోరారు.41వ డివిజన్ లో కార్పొరేటర్ గాదం విజయ-నందు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు గన్మకుల మహాలక్ష్మి, దుబాసి లలిత,బాలరాజ్ కుమార్, కో-ఆప్షన్ సభ్యులు రఫీక్,నాయకులు చిప్ప రాజేశం,నడిపెల్లి మురళీధర్ రావు,జాహెద్ పాషా,మీర్ ఫయాజ్ అలీ, మునవర్, ముప్పిడి సత్యప్రసాద్,నూతి తిరుపతి,దుబాసి మల్లేష్,చల్ల రవీందర్ రెడ్డి,మాదాసు అరవింద్,తోకల రమేష్, సతీష్, కొంకటి లక్ష్మణ్, బొంకూరి మధు,మైస రాజేష్, వెంకటేష్, మైస మొగిలి, అల్లంకొండ రాజయ్య, జావిద్, హసన్, తాజ్, యాకూబ్, చోటు, షఫీఖాన్, అజ్జు, ఇమ్రాన్,గఫూర్ రియాజ్,వెంకటేష్, రవితేజ, చింటూ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో సుస్థిర పాలన




- బిఆర్ఎస్ నాయకులు జిమ్మీ బాబు.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 10/అక్షరం న్యూస్:** రాష్ట్రంలో సుస్థిర పాలన కోసం ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీనే ఆదరించాలని ఆ పార్టీ నాయకులుజిమ్మీబాబు ప్రజలను కోరారు. తెలంగాణ వైఎస్సార్ సిపి నుండి ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో చేరిన జిమ్మిబాబు స్థానిక చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మూడేళ్ళ కాలంలోనే ఇద్దరు ముఖ్యమంత్రులు మారారని,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే 5 సంవత్సరాలు కుర్చీల పంచాయితే ఉంటుందని,రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందన్నారు.ఒక్కసారి అవకాశమిమ్మని వస్తున్న మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, వైఎస్సార్ హయాంలో శాప్ చైర్మన్ గా క్యాబినెట్ హోదాలో పనిచేసినప్పటికీ ఈ ప్రాంత క్రీడాకారులకు ఎలాంటి ప్రోత్సాహాన్ని అందించలేదని ఆరోపించారు.ఎమ్మెల్యే చందర్ ప్రతియేటా క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తూ ఈ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించారన్నారు.మెడికల్ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పాటు, ఐటి, ఇండస్ట్రియల్ పార్క్ లకు శంకుస్థాపన వంటి ఎన్నో అభివృద్ధి పనులతో రామగుండం నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ని నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలంతా మరోమారు భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.టిబిజికేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసమే పుట్టి,తెలంగాణ ప్రజల ఆకాంక్షయే ఎజెండాగా, దశాబ్ద కాలంగా ప్రజలు నచ్చి,మెచ్చే సంక్షేమపాలన నందిస్తూ, ప్రజలను కడుపులో పెట్టి కాపాడుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ ఒకవైపు, ప్రజలను అణగదొక్కిన కాంగ్రెస్ పార్టీ మరోవైపు ఎన్నికల్లో తలపడుతున్నాయ న్నారు.పదేళ్ల ముందు పాలన ఎట్లుంది?ఇప్పటి పదేళ్ల పాలన ఎట్లుందో తెలంగాణ ప్రజలంతా ఒక విభజన రేఖను స్పష్టంగా గమనిస్తున్నారన్నారు.ప్రజా ఉద్యమా లలో పుట్టి, ప్రజా సంక్షేమమే ఆకాంక్షగా పెరిగిన నాయకుడు ఒకవైపు,ప్రజా కంటకుడిగా మారి ఇతర ప్రాంతాలకు పారిపోయిన వారు మరొకవైపు, ప్రజలే ప్రాణంగా త్యాగాలకు సిద్ధపడ్డ నాయకుడు ఒకవైపు, ప్రజలంటే ఓట్లుగా,ఈ ప్రాంతాన్ని రాజకీయ,వ్యాపార వనరుగా భావించి సిద్ధపడ్డ వ్యక్తి మరోవైపు ఉన్నారన్నారు.వారానికి సరిపడా కూరగాయల్ని కొనేప్పుడు అవి పుచ్చువా,పచ్చివా అని మరీమరీ ఏరి కొనే మనం,ఐదు సంవత్సరాల పాటు మనల్ని పాలించే వ్యక్తి ఎలా ఉండాలో విచక్షణతో,విజ్ఞతతో ఎంచుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా,ఈ ప్రాంత ఉద్యమాలతో ఎదిగిన నాయకుడిగా ఉన్న కోరుకంటి చందర్ కారు గుర్తుపై ఓటేసి,భారీ మెజార్టీతో గెలిపించాలని ఉద్యమకారుల కు,యువకులకు,ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

# కష్టకాలంలో చంద్రబాబుకు అండగా నిలుద్దాం...

- నిమ్మకాయల ఏడుకొండలు.

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 10/ అక్షరం న్యూస్:** ప్రజలు కార్మికులు కర్షకులు రైతుల అభివృద్ధి సంక్షేమంపై ఏర్పడ్డ పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొందరు స్వార్థపూరిత ఆలోచనలతో పార్టీని వదిలి వెళ్ళినంత మాత్రాన పార్టీకి ఏమాత్రం నష్టం లేదని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పని చేస్తామని నిమ్మకాయల ఏడుకొండలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగన్ సర్కార్ అవినీతి పాలనతో కూడుకున్నదని అలాంటి వ్యక్తి అక్రమ కేసులతో చంద్రబాబు నాయుడుని ఇబ్బందుల పాలు చేస్తున్న.. ధైర్యంతో తెలుగు తమ్ముళ్లు పార్టీ కార్యకర్తలు అండగాని రావాల్సింది పోయి, పార్టీని ఇబ్బందుల పాలు చేయడం సరికాదని జగన్ సర్కార్కు స్వార్థపూరిత నాయకులకు వైయస్ జగన్మోహన్ రెడ్డికి పరాభవం తప్పదని రానున్న రోజుల్లో జగన్ సర్కార్ గద్దె దిగడం ఖాయమని నిమ్మకాయల ఏడుకొండలు హెచ్చరించారు.



అదేవిధంగా మాజీ తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కార్యకర్తలు నాయకులను తప్పుదోవ పట్టించి మీటింగ్ అని పిలిచి లోకేష్ బాబు ను కలుద్దామని చెప్పి, నాయకులను కార్యకర్తలను అభద్ర భావాలను కలగజేసి వారితో ఆటలాడుకున్న వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు వారి అనుచరులను తీసుకొని బిఆర్ఎస్ పార్టీలోకి పోయినంతమాత్రాన తెలంగాణ తెలుగుదేశం పార్టీకి గాని నాయకులకు గానీ కార్యకర్తలకు గాని ఎటువంటి నష్టము లేదన్నారు. మా నారా చంద్రబాబు గారు మా యువకిశోరం లోకేష్ బాబు ఉన్నన్ని రోజులు మేమంతా కూడా వారి వెంటే నడుస్తాం... తెలుగుదేశం పార్టీని బతికించుకుంటాం... ఎన్ని కష్టాలకైనా నష్టాలైనా ఎదిరిస్తూ మేము బాబు వెంటే ఉంటామని రామగుండం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కే నిమ్మకాయలు ఏడుకొండలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగరేణి కాల్ రిస్క్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంటు టిఎన్టియుసి అధ్యక్షుడు, పెగడపల్లి రాజన్న టిఎన్టియుసి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ అండ్ ఆఫీస్ ఇంచార్జ్, చిట్యాల అశ్విని రాష్ట్ర మహిళా కార్యదర్శి, బికం వీరేందర్ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి టిడిపి, రామగిరి రాజేశ్వరి టిడిపి పార్లమెంట్ నాయకురాలు, బండారి స్రవంతి టిడిపి నాయకులు, సుందిళ్ల స్వామి, రాజబాబు పోషమల్లు తదితరులు పాల్గొన్నారు..

# భద్రాచలం ఎస్టి నియోజకవర్గానికి పూర్తి అయిన నామినేషన్స్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 10/ అక్షరం న్యూస్ :** 8 మంది నేషనల్ రికగ్నైజ్డ్ పార్టీల వారు, ఆరుగురు రిజిస్టర్ అన్ రికగ్నైజ్డ్ పార్టీల వారు. నలుగురు స్వతంత్ర అభ్యర్థులు. మొత్తం 18 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. 1. పాంద్ర హేమ సుందర్.. (ఇండిపెండెంట్) , 2. తెల్లం వెంకట్రావు( బి ఆర్ ఎస్) భారత రాష్ట్ర సమితి, 3.తెల్లం సీతమ్మ.(బి ఆర్ ఎస్ డమ్మీ) భారత రాష్ట్ర సమితి , 4. మర్మం తిరుపతమ్మ.(ఇండిపెండెంట్), 5. రవ్వ భద్రమ్మ. డి.ఎస్.పి ధర్మ సమాజ్ పార్టీ), 6.కుంజా ధర్మ రావు. (బిజెపి భారతీయ జనతా పార్టీ),7.కుంజా సంతోష్ కుమార్. (డమ్మీ బీజేపీ), 8. కారం పుల్లయ్య. (సిపిఎం), 9.పొదెం వీరయ్య. (కాంగ్రెస్) 10.ఉబ్బ సీతారాములు (ఇండిపెండెంట్), 11.ఇర్పా రవి కుమార్ (బహుజన్ సమాజ్ పార్టీ బి.ఎస్.పి), 12. నక్క సాయిబాబు (ఇండిపెండెంట్),13 .కుర్సం చిలకమ్మా (సిపిఎం డమ్మీ) ,14.మడకం మిత్ర.( వి ఆర్ పి), 15.చింత అరుణ. (గోండ్వాన దండకారణ్య పార్టీ), 16. చీమల



వీరభద్రం. (ఆబాద్ పార్టీ),17.బొర్రా రాజు. (బహుజన్ ముక్తి పార్టీ) , 18.పూణెం ప్రదీప్ కుమార్. (భారత చైతన్య యువజన పార్టీ).

## బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు



**కోహెడ/సిద్దిపేట, నవంబర్ 10(అక్షరం న్యూస్):** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వడ్డెర ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా జాతీయ లేబర్ ఫెడరేషన్ డైరెక్టర్, వడ్డెర సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు దండుగుల రాజ్యలక్ష్మి , విశిష్ట అతిథిగా పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా.. రాజ్యలక్ష్మి గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు వడ్డెరల స్థితి ఎలా ఉండేదో ఇప్పటి వడ్డెరల జీవన స్థితిగతులు ఎలా ఉన్నాయో ఆలోచించుకోవాలని, వడ్డెరలు ఆత్మగౌరవంతో తలెత్తుకుని బ్రతికేలా కేసీఆర్ గారి సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు. ఈఎమ్డీ నిధులను 10 లక్షల నుండి 50 లక్షలకు తెలంగాణ ప్రభుత్వం పెంచిందని, వడ్డెరలకు ఇచ్చే లోన్ అమౌంటులో 50% పూర్తిగా సబ్సిడీ ఉంటే మిగతా 50% అమౌంట్ ను మిత్తి లేకుండా కట్టుకునే గొప్ప అవకాశాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందని రాజ్యలక్ష్మి గారు అన్నారు. మూడవసారి కూడా బీఆర్ఎస్ కు ఓటు వేసి కేసీఆర్ గారిని ముఖ్యమంత్రిగా, సతీష్ కుమార్ గారిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని వడ్డెరలను దేవేందర్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో... ఏఎంసీ వైస్ చైర్మన్ సంధి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు ఐలయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్ర రవీంధర్, భీంరెడ్డి రాజిరెడ్డి, ముంజ శ్రీనివాస్, జాలిగాం శంకర్, ఉల్లెంగల లింగాచారి, బండ వెంకటస్వామి, వేల్పుల నారాయణ, బస్వరాజు రాకేష్, వేల్పుల జాన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నామినేషన్‌లో సంపత్ ప్రభంజనం



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 10 అక్షరం న్యూస్:** పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయరమణారావు నామినేషన్ దాఖలు చేసే సమయంలో పెద్దపెల్లి పట్టణ కాంగ్రెస్ 33వ వార్డ్ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ తనదైన మార్కు చాటుకున్నాడు శుక్రవారం విజయరామరావు నామినేషన్ భారీ ర్యాలీతో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నుండి భూతగడ్డ సంపత్ అనుచర వర్గ వందలాది అభిమానులు కార్యకర్తలతో ర్యాలీలో పాల్గొనడం జరిగింది కాంగ్రెస్ పార్టీ నాయకులే ఆశ్చర్యానికి గురి చేసేలా తనదైన శైలిలో అనుచర వర్గాన్ని ర్యాలీలో పాల్గొనేలా చేశారు వందలాది మందితో ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీతో కొనసాగింది అనంతరం భూతగడ్డ సంపత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకై ఎల్లవేళలా కృషి చేస్తానని తన చివరి శ్వాస విడిచే వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని అన్నారు పెద్దపల్లి నియోజకవర్గంలో విజయరమణారావు గెలుపు కొరకు కృషి చేస్తానని 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో తమ ఆధ్వర్యంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలపై ముమ్మరంగా ప్రచారం కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఇచ్చే హామీలపై విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ 2500 రూ 500 కే గ్యాస్ సిలిండర్ మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం రైతు భరోసా కింద ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు రూ 15వేలు వ్యవసాయ కూలీలకు రూ 12,000 అలాగే వరి పంటకు రూ 500 బోనస్ గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇండ్లు ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం ఐదు లక్షల రూపాయలు అలాగే ఉద్యమకారులకు 250 చదరపు గజముల ఇంటి స్థలం యువ వికాసం కింద విద్యార్థులకు రూ 5 లక్షల విద్య భరోసా కార్డు అలాగే ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ చేయూత కింద రూ 4 వేల నెలవారి పింఛను రూ 10 లక్షల రాజీవ్ ఆరోగ్యం బీమా పథకాలును ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ కి రానున్న ఎన్నికల్లో ఓట్లు వేసినట్లు అయితే కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణలో కూడా ఈ పథకాలు అమలు అవుతాయని అన్నారు యువకులు తమ ప్రచార సరళని ముమ్మరం చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో తెనుగువాడ పెద్దమ నగర్ కి చెందిన కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొనడం జరిగింది.